సూర్య
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
బుధవారం 20 నవంబర్ 2024 : పేజీలు 8

# పారిశుద్ధ్య కార్మికులకు ఘనసత్కారం



ఒంటిమిట్ట మేజర్ న్యూస్ ప్రపంచ పారిశుద్ధ్య కార్మిక దినోత్సవ సందర్భంగా ఒంటిమిట్ట ఎంపీడీవో సోమశేఖర్ మంగళవారం ఒంటిమిట్ట పంచాయతీలో పనిచేయుచున్న పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా పూలమాలతో సత్కరించి 25 కేజీల ప్యాకెట్ బియ్యం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన సిబ్బందితో మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు ప్రభుత్వాధికారులు ఇచ్చిన బాధ్యత ప్రకారం గ్రామంలో, పంచాయితీలో ఉన్న చెత్తను చదరాన్ని ఏ రోజు కా రోజు శుభ్రం చేస్తూ గ్రామ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్నారని వారు చేసే సేవ ఎన్నటికీ మరిచిపోవద్దని సమావేశంలో అన్నారు. కావున పారిశుద్ధ్య కార్మికులను గౌరవించడం బాధ్యతని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు ఒంటిమిట్ట పంచాయతీ సెక్రటరీ సుధాకర్ తదితర సిబ్బంది ఉన్నారు.

## హాస్టల్‌కు రాకున్నా...

# హాజరైనట్లు విద్యార్థి వేలిముద్ర

### అక్రమ సంపాదనకు పాల్పడుతున్న ఇన్‌చార్జి వార్డెన్... పట్టీపట్టనట్లు ఉన్నతాధికారులు



బద్వేల్, మేజర్‌న్యూస్: ఇటీవల ఇంచార్జ్ వార్డెన్‌గా విధులు నిర్వహిస్తున్న అధికారి హాస్టల్‌కి రాని విద్యార్థులకు సంబంధించి హాస్టల్ సిబ్బందితో పాఠశాల వద్దకు వెళ్లి వేలిముద్రలు వేయించుకొని అక్రమ సంపాదనకు తెరలేపాడు. ఈ సంక్షేమ హాస్టల్ నందు సుమారు 60 నుంచి 80 మంది విద్యార్థులు ఉండగా ప్రతిరోజు పదుల సంఖ్యలో హాజరవుతున్నట్టు విశ్వసనీయ సమాచారం. వివరాల్లోకెళితే కలసపాడు మండల కేంద్రమైన ఎస్సీ ఎస్టీ సాంఘిక సంక్షేమ హాస్టల్లో నిరుపేదలైన ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు విద్యాబుద్ధులతో పాటు కడుపునిండా ఆహారం పెట్టి ఆశ్రయం కల్పించి కోట్లాది రూపాయలు నిధులు వేచించి విద్యార్థుల వారి ఉజ్వల భవిష్యత్ కొరకు ఎస్సీ ఎస్టీ సంక్షేమ హాస్టళ్లను ఏర్పాటు చేశారు. విద్యార్థి బాగోగులు చూసుకు నేందుకు ఉన్నతాధికారులు వార్డెన్ నియమించారు కాని బదిలీలో భాగంగా ఇక్కడ పనిచేస్తున్న వార్డెన్ బదిలీ కావడంతో ఈ సంక్షేమ హాస్టల్‌కు ఇంచార్జ్ వార్డెన్ల ఆధ్వర్యంలో నిర్వహణ జరగడం పరిపాటిగా మారింది. కొద్ది రోజులు బ్రహ్మంగారి మఠం సంక్షేమ హాస్టల్ వార్డెన్ ము నేయ్య ఇన్చార్జిగా నియమించారు. ఆయన బదిలీ కావడంతో. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న పోరుమామిళ్ల



పాఠశాల వద్ద విద్యార్థితో వేలిముద్ర వేయించుకుంటున్న హాస్టల్ సిబ్బంది

హాస్టల్ వార్డెన్ బాలుడును ఇంచార్జ్ వార్డెన్‌గా బాధితులు చేపట్టారు. గాని ఆయన విధులకు సక్రమంగా హాజరు కాకుండా చుట్టపు చూపుగావచ్చి వెళ్ళిపోతుంటాడని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. వివరాలోకి వెళ్తే కలసపాడు మండ లంలోని సాంఘిక సంక్షేమ ఎస్సీ ఎస్టీ హాస్టల్ ఇంచార్జ్ వార్డెన్ గానియమిస్తే సదరు ఆ ఉద్యోగి పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి సక్రమంగా విధులకు 6లో

## విద్యార్థులు బాల కార్మికులుగా మారిన వేళ..

### నాడు పాఠశాలలో ట్యాబ్‌లు పట్టిన చేతుల్లో... నేడు పార, గోళం



వార్త 5లో

# అన్నమయ్య జిల్లాను ఓడిఎఫ్ రహిత జిల్లాగా రూపొందించాలి

### నేటి నుంచి డిసెంబర్ 10 వరకు జిల్లా వ్యాప్తంగా మన మరుగుదొడ్డి- మన గౌరవం

## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లాను ఓడిఎఫ్ రహిత జిల్లాగా రూపొందించాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ సమావేశ హాలులో గ్రామీణ నీటిపారుదల శాఖ మరియు పంచాయతి శాఖల ఆధ్వర్యంలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పారిశుధ్యం పరిశుభ్రత అంశాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయన్నారు. ఇందులో భాగంగా డిసెంబర్ 10 వరకు మన మరుగుదొడ్డి - మన గౌరవం నినాదంతో మరుగుదొడ్డి వాడుదాం ఆత్మగౌరవాన్ని కాపాడుకుందాం అని జిల్లాలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా, డివిజన్, మండల, గ్రామ, పంచాయతీ వారీగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా మరుగుదొడ్ల మరమ్మత్తుల కార్యాచరణను నిర్వహించడం, వ్యక్తిగత మరియు కమ్యూనిటీ మరుగుదొడ్లను సుందరీకరించడం అలాగే పారిశుద్ధ్య వీరులను గుర్తించి సన్మానించడం తదితర కార్యక్రమాలను అమలు చేయాలని అధికారులకు సూచించారు. గతంలో పది పదిహేను సంవత్సరాల క్రితం మరుగుదొడ్ల వాడటం తక్కువగా ఉండేది. అందువల్ల అన్న మయ్య జిల్లా, పూర్వపు చిత్తూరు జిల్లా పరిధిలో డయేరియా కేసులు అధికంగా వచ్చేవి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరుగుదొడ్ల నిర్మాణాలను ప్రోత్సహిస్తూ నిధులు విడుదల చేయడంతోపాటు ప్రజలందరూ మరుగుదొడ్లను ఉపయోగించు కునేలా అందరినీ భాగస్వాములు చేయడమైనదన్నారు. మన మరుగుదొడ్డి- మన గౌరవం 4లో

## ఇందిరమ్మ రాజ్యం - ఇంటింటా సౌభాగ్యం - కాంగ్రెస్ తోనే సాధ్యం

**నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మూలంరెడ్డి ధృవకుమార్ రెడ్డి**



పులివెందుల, మేజర్‌న్యూస్: ఇందిరమ్మ రాజ్యం మళ్లీ రావాలన్నా, ఇంటింటా సౌభాగ్యం వెల్లివిరియాలన్నా కాంగ్రెస్ తోనే సాధ్యమని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మూలంరెడ్డి ధృవకుమార్ రెడ్డి పులివెందుల మండల అధ్యక్షులు అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం పులివెందుల లోని కాంగ్రెస్ కార్యాలయంలో స్వర్గీయ ఇందిరమ్మ 107 వ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ధృవకుమార్ రెడ్డి,పులివెందుల మండలాధ్యక్షులు అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ ఇందిరమ్మ చరిత్ర కారిని, చరితార్తురాలు అని కీర్తించారు. ఇందిరమ్మ స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇందిరమ్మ రాజ్యం రావాలంటే, ఇంటింటా సౌభాగ్యం వెల్లివిరియాలంటే అది కాంగ్రెస్ తోనే సాధ్యమని,అటు కేంద్రంలో,ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం లోకి రావాలని,అందుకు ప్రతిఒక్కరూ అంకితభావంతో కృషి చేయాలని ధృవకుమార్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో లింగాల నాయకులు శంకర్ రెడ్డి, చక్రాయపేట నాయకులు రామాంజనేయరెడ్డి, తొండూరు నాయకులు వినోద్ కుమార్ రెడ్డి, సింహాద్రిపురం నాయకులు అమర్నాథ్ రెడ్డి,శంకర్ రెడ్డి, అమర్రెడ్డి, పులివెందుల నాయకులు జయచంద్రారెడ్డి, వినయ్, సాయి తధితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించండి

**కాంట్రాక్ట్ కార్మికుల జెన్కో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాము**



యర్రగుంట్ల, మేజర్‌న్యూస్: ఈనెల 22న విజయవాడ విద్యుత్ సౌదాలో జరుగుతున్న హ్యూమన్ రిసోర్స్ (హెచ్ఆర్) కమిటీ సమావేశంలో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని కాంటాక్ట్ కార్మికుల జెన్కో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారుబోయిన రాము మంగళవారం ఆర్‌టిపిలోని ప్రాంతీయ కార్యాలయం ఒక ప్రకటనలో కోరారు. విద్యుత్ సంస్థలు థర్డ్ పార్టీ వ్యవస్థను రద్దుచేసి సంస్థలోని కాంట్రాక్ట్ కార్మికులను విలీనం చేసుకొని సంస్థ ద్వారా నేరుగా వేతనాలు ఇవ్వాలని, కార్మికులకు ఏప్రిల్ 2022 నుంచి రావలసిన పిఆర్సిలోని బకాయిలు చెల్లించే విధంగా మార్గదర్శకాలు విడుదల చేయాలని, విద్యుత్ యాజమాన్యానికి, ప్రభుత్వానికి ఏఐటియుసి విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల జెన్కో విభాగ కార్యదర్శి రాము తెలిపారు.

## జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు




ఖాజీపేట, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన ఖాజీపేట గ్రంధాలయ శాఖ లో 57 వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని గ్రంధాలయ నిర్వాహకులు కే.హరి కృష్ణ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిని నాగస్వర్ణ లత, మండల విద్యాశాఖ అధికారి-2 సత్యనారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిని నాగ స్వర్ణలత మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని ప్రతి ఒక విద్యార్థి గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని, పుస్తక పఠనం అలవర్చుకోవాలని అన్నారు. మండల విద్యాశాఖ అధికారి- 2 సత్య నాగరాజు మాట్లాడుతూ గ్రంథాలయానికి రావడం పేపర్ చదవడం అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ రకాల వ్యాసరచన చిత్రలేఖనం పోటీలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత, ఉమా దేవి, మీకోసం సేవా సంస్థ పుల్లగూర విష్ణువర్ధన్, పుల్లగూర ఉపేంద్ర బీడీసీ నిర్వాహకులు శివ శంకర్ పాల్గొన్నారు.

## ఘనంగా గ్రంధాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమము



చెన్నూరు, మేజర్‌న్యూస్: చెన్నూరులోని గ్రంధాలయంలో 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని గ్రంధాలయ నిర్వాహకులు కే.హరికృష్ణ ఘనంగా నిర్వహించారు. ఈ ముగింపు కార్యక్రమానికి జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.పద్మనాభం ముఖ్య అతిధిగా హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ రోజు ఒక గంట సేపు అయినా గ్రంథాలయానికి రావడం పేపర్ చదవడం అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన వ్యాసరచన,చిత్రలేఖన పోటీలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏ.సి వెంకటేశ్వర్లు, క్రాఫ్ట్ టీచర్ అర్.రంగనాయకులు, బీడీసీ నిర్వాహకురాలు జి.అరుణకుమారి పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులని సన్మానించిన జిల్లా పరిషత్ సీఈఓ



ఖాజీపేట, మేజర్‌న్యూస్: ప్రపంచ పారిశుద్ధ్య కార్మికుల దినోత్సవ సందర్భంగా మంగళవారం నాడు జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వాహక అధికారిణి ఓబులమ్మ ఖాజీపేట పంచాయతీ పరిధిలోని పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. ఖాజీపేట ఎంపిడిఓ దివిజ సంపతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ సీఈఓ ఓబులమ్మ హాజరయి పారిశుద్ధ్య కార్మికులని సన్మానించి కార్మికుల సేవల్ని కొనియాడారు. కార్యక్రమంలో ఖాజీపేట ఎంపిడిఓ దివిజ సంపతి , అడ్మినిస్ట్రేషన్ అధికారి రమణ, ఆర్ డబ్ల్యూ యస్ ఏఈ , మండల విద్యాశాఖ అధికారిణి నాగ స్వర్ణలత , ఖాజీపేట గ్రామ పంచాయితీ సెక్రటరీ రమణారెడ్డి , బిల్ కలెక్టర్ రామమోహన్ రెడ్డి మరియు పంచాయితీ కార్యాలయ సిబ్బంది మరియు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు

## వేరు శెనగ పంటలో రకాలు




చాపాడు మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వి.రాజుపాలెం గ్రామంలో మంగళవారం వేరుశెనగ వాటి యొక్క ప్రాముఖ్యత గురించి మండల వ్యవసాయ అధికారిని మ్యాగీ ఆధ్వర్యంలో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ శాస్త్రవేత్త వీరయ్య హాజరయ్యారు. అనంతరం వీరయ్య రైతులతో మాట్లాడుతూ వేరుశనగ పంటలో విషశ్రీ - 1694 అనే రక్తం ఆకుపచ్చ తెగులును బాగా తట్టుకోగలదని ధరణి, లేపాక్షి, నిత్య హరిత వంటి రకాలు దిగుబడిని ఇస్తాయని మరియు తెగుళ్లను తట్టుకోగలవని తెలిపారు. ఇంకా మినుము పంట రకాలలో విబిఎన్ - 8,విబిఎన్ -10,టిబిజి -129,టిబిజి -104 అను రకాలు మినుము పంటలో వచ్చు పల్లాకు తెగులును తట్టుకొని దిగుబడిని పెంచుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో విహెచ్ ఏ ఆర్. జారుస రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేద్దాం

**పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మూలం రెడ్డి ధృవ కుమార్ రెడ్డి**



పులివెందుల, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీని రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఎనలేని కృషి చేయడం జరుగుతుందని వాటిలో భాగంగా కడపకు విచ్చేయుచున్న వైయస్ షర్మిలకు మద్దతుగా పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పులివెందుల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి పార్టీ జెండా ఊపి తరలి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా ధ్రువ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వై ఎస్ షర్మిల రెడ్డి కడప జిల్లాకు విచ్చేయుచున్న సందర్భంగా పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి మూలం రెడ్డి ధృవ కుమార్ రెడ్డి, పులివెందుల మండల అధ్యక్షులు అనిల్ కుమార్ రెడ్డి అధ్వర్యం లో పులివెందుల కాంగ్రెస్ పార్టీ నుండీ కడప విమానాశ్రయానికి బయలుదేరిన లింగాల, సింహాద్రిపురం, పులివెందుల, చక్రాయపేట, తొండూరు, వేముల, వేంపల్లినాయకులు శంకర్ రెడ్డి, రామాంజనేయరెడ్డి, రామకృష్ణ, వినోద్ కుమార్ రెడ్డి,అమరనాథరెడ్డి, జయచంద్రారెడ్డి, శంకరరెడ్డి, అమరనాథరెడ్డి వారి బృందం తదితరులు బయలుదేరి వెళ్లారు.

## విద్యార్థులకు వకృత్వ పోటీలు



వల్లూరు, మేజర్‌న్యూస్ : గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ జన్మదినం సందర్భంగా ఆమె చిత్రప టానికి పూలమాలవేసిన వల్లూరు గ్రంథాలయ అధికారిని డి వెంకటేశ్వరమ్మ, 57వ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా వల్లూరు గ్రంథాలయంలో 6వ రోజు ముఖ్య అతిథిగా యాదల శేషగిరి మెమోరియల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ బి.మంజుల పాల్గొని జూనియర్స్ సీనియర్స్ విద్యార్థులకు వకృత్వ పోటీలు నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరాగాంధీ దేశ చరిత్రలో అత్యంత ప్రభావశీల నాయకురాలుగా పేరుగాంచింది అన్నారు, ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోండి : ఎంపీడీవో



యర్రగుంట్ల మేజర్ న్యూస్ : మండలంలోని చిలమకూరు గ్రామంలో సచివాలయం-1 నందు ఏర్పాటుచేసిన ఆధార్ క్యాంపు మంగళవారం రమణయ్య సందర్శించారు. అనంతరం ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ బుధవారం వరకు చిలమకూర్లో నిర్వహించబడునని, 29వ తేదీ వరకు వివిధ గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని అందులో భాగంగా కొత్తగా ఆధార్ నమోదు,ఆధార్ కార్డులో తప్పులు సరి చేసుకోవడం వంటి ఇవే కాకుండా, ఆధార్ తో మొబైల్ నెంబర్ లింక్, చిరునామా మార్పులు చేర్పులతోపాటు, ఆధార్ అప్డేట్ మొదలగు ఆధార్ సర్వీసులు కొరకు క్యాంపు నిర్వహించామని ఈ క్యాంపు 19వ తేది నుండి 29వ తేదీ వరకు దాదాపు 10 రోజులపాటు నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ సదవకాశాన్ని ప్రజలు సద్వినియోగపరచుకోవాలని కోరారు.

# గ్రంథాలయంలో ఘనంగా మహిళా దినోత్సవం



రాజంపేట, మేజర్‌న్యూస్ 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం రాజంపేట గ్రంథాలయంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నివాళులర్పించారు. 57 వందల వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన వారికి 20వ తేదీన జరిగే కార్యక్రమంలో బహుమ తులు అందజేయడం జరుగుతుందని గ్రంథాలయ అధికారి రవిశంకర్ రాజు తెలియజేశారు.

# బోదకాలుపై అవగాహన సదస్సు



రైల్వేకోడూరు (రూరల్) మేజర్‌న్యూస్ నియోజకవర్గంలో ఓబులవారిపల్లె మండలం చిన్న ఓరంపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం రాత్రి డాక్టర్ గురు మహేష్ ఆధ్వర్యంలో బోదకాలు పై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మహేష్ మాట్లాడుతూ బోదకాలు వ్యాధి రాత్రిపూట మాత్రమే దోమకాటు వల్ల వస్తుందని, రాత్రిపూట రక్త పరీక్షలు నిర్వహించి అవసరమైన ప్రతి ఒక్కరికి కావలసిన మందులు అందజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగేష్, యూనిట్ ఆఫీసర్ పద్మజ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుంటలను చెరువులను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

### తాసిల్దార్ రామాంజనేయులు



రామాపురం మేజర్‌న్యూస్: మండలంలోని ఉన్న చెరువులు కుంటలను అక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ రామాంజ నేయులు అన్నారు. మండలంలోని హసనాపురం పంచాయతీ చింతలవాండ్లపల్లి సమీపంలో ఉన్న కుంటను కొందరు వ్యక్తులు ఆక్రమించడంతో మంగళవారం తహసిల్దార్ రామానుజనేయులు ఆదేశాలతో రెవిన్యూ ఇన్స్పెక్టర్ వీఆర్వో సిబ్బంది వెళ్లి ఆక్రమణలో ఉన్న కుంటను సర్వే చేసి అక్కడ ఉన్న మామిడి చెట్లు కంచెను తొలగించారు. ప్రభుత్వ భూములు ఎంతటి వారైనా ఆక్రమణ చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో .రెవెన్యూ ఇన్స్పెక్టర్ వీఆర్వో రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ పాఠశాలను తనిఖీ చేసిన అన్నమయ్య జిల్లా డీఈవో సుబ్రమణ్యం



రామాపురం మేజర్ న్యూస్: మండలంలోనీ కొండవాండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో జరుగుతున్న స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో సబ్జెక్ట్స్ బోధన విధానాలను పరిశీలించారు. పాఠశాలల్లోని విద్యార్థులను నైపుణ్యాలను పరిశీలించారు.స్కూల్ కాంప్లెక్స్ మీటింగులు చక్కగా నిర్వహిస్తున్నారని హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి తో పాటూ మండల విద్యాశాఖ అధికారి సి. రామకృష్ణుడు జెడ్పిహెచ్ఎస్ కొండవాండ్లపల్లి ప్రధానోపాధ్యాయు రాలు జీవి సుధారాణి. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని ఇందిరాగాంధీకు ఘన నివాళి



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు గాజుల భాస్కర్ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మంగళవారం భారత దేశ మాజీ ప్రధానమంత్రి , భారత రత్న, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ చీఫ్ సెక్రెటరీ అమీర్ భాషా మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన భారత దేశ మొదటి మహిళా ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ అని గుర్తు చేశారు. అనేక విప్లవాత్మక ప్రాజెక్టులు, సాహసోపేతమైన నిర్ణయాల ద్వారా దేశ సర్వతోముఖాభివృద్ధికి దోహద పడిన ఉక్కు మహిళ ఇందిరా గాంధీ అని కొనియాడారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖాదర్ ఖాన్, చాంద్ బాషా, రమణమ్మ, నాగలత, బాబా సర్దార్, ఎన్నారై ఎన్నారై సైఫుల్ల, సద్దాం, ఇమ్రాన్, ఇలియాజ్, జబీర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులు జాబ్ మేళాలు సద్వినియోగం చేసుకోండి



తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ తంబళ్లపల్లె నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులు జాబ్‌మేళాలు ద్వారా ఉద్యోగం పొంది ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఐటిఐ ట్రైనిం గ్ ఆఫీసర్ నాగరాజు కోరారు. మంగళవారం తంబళ్లపల్లె శ్రీటిఎన్ వెంకట సుబ్బారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ ఐటిఐలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ సీడ్ ఆఫ్ మరియు జిల్లా ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆధ్వర్యంలో జాబ్ మేళా జరిగింది. ఈ సందర్భంగా ఏపీ స్కిల్ డెవలప్మెంట్ డిస్ట్రిక్ట్ ప్లేస్మెంట్ ఆఫీసర్ వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి నెల నియోజకవర్గంలో జాబ్ మేళా నిర్వహిస్తామని నిరుద్యోగ యువతీ యువ కులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగ అవకాశాలు పొందాలన్నారు.జాబ్ మేళాకు 26 మంది నిరుద్యోగ అభ్యర్థులు హాజరు కాగా అందులో 12 మంది రూ12000 నుండి రూ 23000 జీతంతో పలు కంపెనీలకు ఎంపికైనట్లు చెప్పారు. ఈ జాబ్ మేళా కార్యక్రమం లో ఐటిఐ కళాశాల సిబ్బంది అశోక్, సురేంద్ర బాబు, రమణ, వరప్రసాద్, ఏపీ ఎస్ఎస్‌డిసి స్కిల్ హబ్ కోఆర్డినేటర్ చౌడయ్య పాల్గొన్నారు.

# హంద్రీనీవా కాలువ భూమిని ఆక్రమణ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### సీపీఐ జిల్లా నాయకులు కృష్ణప్ప, సాంబశివ డిమాండ్

కురబలకోట మండలం ,అంగళ్లు పంచాయతీ సర్వే నంబర్ లో దాదాపు ఎకరాకు పైబడి హంద్రీ-నీవా కాలువకు సంబంధించిన భూమిని ఆక్రమణ చేసి అందులో అనదికార వెంచర్ ఏర్పాటు చేసి, ప్లాట్లు తయారు చేసి ప్రజలకు అమ్ముకొని సొమ్ము చేసుకున్న రియల్టర్ల పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, అంగళ్ళు సమీపంలో వేసిన అనధికార లేవుట్లపై రెవెన్యూ, పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) జిల్లా కార్యవర్గ సభ్యులు తంబళ్లపల్లి నియోజకవర్గ ఇన్చార్జి తోపు కృష్ణప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు యం.సాంబశివ డిమాండ్ చేశారు మంగళవారం ఆక్రమణకు గురైన హంద్రీనీవా భూమిని సీపీఐ నాయకులు పరశీలన చేసి, అనంతరం మండల తహశీల్దార్ కార్యాలయంలో డీటీ కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కురబలకోట మండలం అంగళ్లు పరిసర ప్రాంతాలలో రెవెన్యూ, పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం గానే ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురైతున్నాయని, అనధికార లేవుట్లు వెలుస్తున్నాయని వారు ఆరోపించారు.గతంలో 220/2%దీ% లో హంద్రీనీవా కాలువకు ప్రభుత్వం కొనుగోలు చేసిన భూమిని దర్జాగా రియల్టర్లు ఆక్రమణ చేసి అమ్ముకుంటుంటే స్థానిక రెవెన్యూ, పంచాయతీ, ఇరిగేషన్ శాఖ అధికారులు ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు.ఆయా శాఖల నిర్లక్ష్యంగానే హంద్రీనీవా భూమి ఆక్రమణకు గురైందన్నారు.హంద్రీ-నీవా కాలువ అవసరాలు కోసం కొనుగోలు చేసిన భూమిని సర్వే చేయించి ఆ భూమిలో ప్రభుత్వ సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు మండలంలో ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా ప్రస్తుతం ఉన్న రెవెన్యూ అధికారులు తగు చర్యలు చేపట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మురళి తదితరులు పాల్గొన్నారు

# గ్రంథాలయాలను విద్యార్థులు చక్కగా వినియోగించుకోవాలి



కురబలకోట,మేజర్ న్యూస్ : గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కురబలకోట గ్రంథాలయాధికారి బి.చంద్రశేఖర్ సూచించారు.57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థినీ,విద్యార్థులకు గ్రంథాలయ అధికారి బి.చంద్రశేఖర్ గ్రంథాలయ ఉపయోగాలు గురించి వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలలో విద్యకు సంబంధించిన పుస్తకాలతో పాటు వికాసాన్ని పెంచేందుకు దోహదపడే అనేక పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. విద్యార్థులు సెలవు దినాల్లో గ్రంథాలయాలకు విచ్చేసి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. సమాజంలో మహిళలను గౌరవించి, వారికి సముచితస్థానం కల్పించాలన్నారు. కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు ఎం.నాగమణి,కె.జనార్దన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సాయి విద్యామందిర్‌లో ముగ్గుల పోటీలు.



తంబళ్లపల్లె నవంబర్ 19 మేజర్‌న్యూస్ తంబళ్లపల్లె మండల కేంద్రం లోని శ్రీ సాయి విద్యా మందిర్ పాఠశాలలో మంగళవారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా విద్యార్థినులకు ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ముగ్గుల పోటీలలో పాల్గొని తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ సాజిదా మాట్లాడుతూ గ్రంథాలయాలు విద్యార్థులకు ఆధునిక దేవాలయాలని వాటిని ఉపయోగించు కొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. గ్రంథాలయ వారోత్సవాలలో ముగ్గుల పోటీ నిర్వహణ హర్షనీయమని విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, సంస్కృతి సాంప్రదాయాలకు ప్రాధాన్యతనివ్వాలని సూచించారు. ముగ్గుల పోటీలలో గ్రంథాలయాధికారి జిలానిబాష, ఉపాధ్యాయురాలు గౌసియా, విద్యార్థులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోడెం వీరాంజనేయ ప్రసాద్



రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్: నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో భాగంగా మోడెం చిన్నప్ప చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నియోజకవర్గంలోని నిరుద్యోగులకు ప్రతి నెల 4వ శుక్రవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,తొగట వీర క్షత్రియ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోడెం వీరాంజనేయ ప్రసాద్ తెలిపారు.అందులో భాగంగా మొదటి జాబ్ మేళా రాయచోటి పట్టణంలోని మదనపల్లి రోడ్ లో గల బీజేపీ కార్యాలయంలో ఉంటుందన్నారు. మంగళవారం అయిన మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో అత్యంత వెనుకబడిన నియోజకవర్గమైన రాయచోటి ప్రాంతంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో భారతీయ జనతా పార్టీ ముందడుగు వేస్తోందన్నారు. ఇందులో భాగంగానే హీరో,మోటో కార్ప్,డైకిన్,వింగ్ టెక్,నియోలినిక్, ఇన్ఫిలూమ్ వంటి అయిదు కంపెనీల ద్వారా నెలకు రూ.14 వేల నుండి రూ.21 వేల జీతంతో శ్రీసిటీ,రేణిగుంట,మంబట్టులలో పనిచేసే విధంగా అవకాశాలు కల్పిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా గల నిరుద్యోగ యువతీ యువకులు మోడం చిన్నప్ప చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రతి నెల జరిగే ఈ జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకొని ఉద్యోగ అవకాశాలు పొందాలని ఆయన సూచించారు. మరింత సమాచారం కోసం 9652285027 నెంబర్‌కు ఫోన్ చేసి సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో బిజెపి రాయచోటి అసెంబ్లీ కన్వీనర్ నిర్మల్ కుమార్, ఓబీసీ మోర్చా జనరల్ సెక్రటరీ వెంకటరమణ గౌడ్,బిజెపి జనరల్ సెక్రటరీ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశలో కష్టపడితేనే ఉజ్వల భవిష్యత్తు

## ప్రముఖ మోటివేషనల్ స్పీకర్స్ రామ్మూర్తి, లక్ష్మీనారాయణ



పీలేరు మేజర్ న్యూస్ విద్యార్థి దశలో ఉన్నప్పుడు కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్స్ రామ్మూర్తి, విశ్రాంత జైళ్ల శాఖ అధికారి లక్ష్మీనారాయణ తెలిపారు. పీలేరులోని వీఎస్ఎన్ సిద్ధార్థ ఒలింపియాడ్ పాఠశాలలో మంగళవారం వాళ్ళిద్దరూ విద్యార్థులకు ప్రేరణత్మక తరగతులు తీసుకున్నారు. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ విద్యార్థి దశలో ఉన్నప్పుడు సెల్ ఫోన్స్, ఆన్లైన్ గేమ్స్, టీవీలు వంటి కాలక్షేపాలకు దూరంగా ఉండాలన్నారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు బోధించే అంశాలను నిత్యం రివిజన్ చేసుకుంటూ ఉండాలన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను గౌరవించిన విద్యార్థులే భవిష్యత్తులో ఉన్నతంగా రాణించగలరని, ఈ విషయాన్ని గుర్తించుకొని మసులుకోవాలన్నారు. అనంతరం వారు పలు నీతి కథలు, పాఠ్యాంశాలలోని వివిధ అంశాలను ఆకలింపు చేసుకునే విధానాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రముఖ భాగవతారిని స్వర్ణలత, వీఎస్ఎన్ సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత్రి మాధవి, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# అవ్వ తాతను బాగా చూసుకోవాలి



సంబేపల్లి, మేజర్‌న్యూస్: వృద్ధాప్యంలో ఉన్న అవ్వా తాతలను బాగా చూసు కోవాల్సిన బాధ్యత కుటుంబంలోని ప్రతి ఒక్కరి పైన ఉందని సంబేపల్లి హైస్కూల్ చిన్నారులు సూచించారు. ప్రతిరోజు ఒక వినూత్న కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం పాఠశాల ప్రార్థనా సమయంలో ఉపాధ్యాయిని రాపూరి సుజాత ఆధ్వర్యంలో విద్యార్థులు స్కిట్‌ను ప్రదర్శించారు. అవ్వ తాతలను సరిగా చూడకుండా వారిని వృద్ధాశ్రమంలో చేర్చడానికి ప్రయత్నం చేస్తున్న అమ్మానాన్నలకు కనువిప్పు కలిగేలా వారి కూతురు మాట్లాడిన తీరు, తాను పెరిగి పెద్దయిన తర్వాత తన అమ్మానాన్నలను కూడా వృద్ధాశ్రమంలో చేరుస్తానని చెప్పడం ఈనాటికకు కొసమెరుపుగా ఉంది. వృద్ధులు ఖాళీగా, పని పాట లేకుండా ఉంటారని వారిని అలుసుగా చూడకూడదని, జీవితంలో పడరాని కష్టాలు పడి మనలను వారు పెంచి పెద్ద చేయడం జరిగిందని విద్యార్థులు చెప్పడం పలువురిని ఆకర్షించింది. రోజు అవ్వతాతలతో ప్రేమగా మాట్లాడాలని, వారు చెప్పేది వినాలని, దైనిందిక పనుల్లో వారికి సహాయం చేయడం, వారితో కలిసి టీవీ చూడడం, వారి పాదాలకు మసాజ్ చేయడం వంటి పనులు చేయడం వలన వారు ఒంటరి తనం నుండి బయట పడతారని చిన్నారులు ఇచ్చిన సందేశం ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరిని ఆలోచింపజేసేలా చేసిందని పలువురు వ్యాఖ్యానించారు. చివరగా ఈ నాటికలో పాల్గొని ప్రతిభ చాటిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రెడ్డి శేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం సభ్యత్వ నమోదుకు విశేష స్పందన

## - ఒకటో వార్డులో ముమ్మరంగా సభ్యత్వాలు




మదనపల్లె,మేజర్ న్యూస్ : టిడిపి సభ్యత్వ నమోదుకు అనూహ్య స్పందన లభిస్తోందని,ఇందులో పార్టీ శ్రేణులు భాగస్వాములు కావాలని ఒకటో వార్డు ఇంచార్జ్ కంచర్ల మల్లికార్జున నాయుడు,క్లస్టర్ ఇంచార్జ్ యర్రబల్లి వెంకటరమణారెడ్డిలు పిలుపునిచ్చారు.మంగళవారం ఎమ్మెల్యే షాజహాన్ బాషా సూచనలు మేరకు ఒకటో వార్డు పరిధిలోని అనపగుట్ట నందు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందులో భాగంగా పలువురి చేత సభ్యత్వాన్ని నమోదు చేయించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి నాయకులు, కార్యకర్తలు సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,యువ మంత్రి నారా లోకేష్ అధిక ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. ఇందులో భాగంగా టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి రూ.5 లక్షల ప్రమాద బీమా వర్తించడంతోపాటు, వారి కుటుంబానికి అన్నివిధాలా మేలు జరుగుతుం దన్నారు. 1వ వార్డులో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహిస్తున్నా మన్నారు.ఈ కార్య క్రమం లో బూత్ ఇన్చార్జిలు వెంకటసుబ్బారెడ్డి, నాగార్జున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈడికిపాలెంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



రాజంపేట, మేజర్‌న్యూస్ రాజంపేట మున్సిపాలిటీలోని 2వ వార్డు ఈడికి పాలెంలో మంగళవారం మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ గౌరవ,,శ్రీ బత్యాల చంగల్ రాయుడు ఆదేశాలమేరకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.టిడిపి శ్రేణులు వార్డులో ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించి సభ్యత్వాలు నమోదు చేశారు. కార్యక్రమంలో టిడిపి నేతలు వార్డు అధ్యక్షుడు మరియు టి.ఎన్.టి.యు.సి అసెంబ్లీ ఉపాధ్యక్షుడు చేరి బాలాజీ, యూనిట్ ఇంచార్జ్ కొండగారి వెంకటరమణ, ప్రసాద్, మణి, శ్రీను ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారికి విశిష్ట గౌరవం

## - జాతీయ ఉత్తమ నెహ్రూ పురస్కారంతో సత్కారం



మదనపల్లె,మేజర్ న్యూస్ : సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వ హించడంలో తనదైన పాత్ర పోషిస్తున్న లయన్ డాక్టర్ అప్పినపల్లి భాస్కరా చారికి జాతీయ ఉత్తమ నెహ్రూ పురస్కారం - 2024 వరించింది.మక్ష్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాన్ ఇండియా అవార్డులను బాలల దినోత్సవ వేడుకలు - 2024కు గాను నవంబర్ నెల 16వ తేదిన హైదరాబాద్ రవీంద్ర భారతితో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో లయన్ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారికి జాతీయ ఉత్తమ నెహ్రూ పురస్కారం - 2024ను ప్రకటించారు. లయన్ డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి నిస్వార్థంగా ఎలాంటి స్వప్రయోజనాలను ఆశించకుండా సామాజిక సేవా కార్యక్రమాలు తనవంతు బాధ్యతగా నిర్వహిస్తూ ఉండడంపై అభినందించారు. భాస్కరాచారి స్పందిస్తూ తన సేవలను గుర్తించి అవార్డుతో సత్కరించిన మక్ష్ గ్లోబల్ ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# అన్నమయ్య జిల్లాను ఓడిఎఫ్ రహిత జిల్లాగా రూపొందించాలి

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమం ద్వారా గ్రామాల్లో బహిరంగ మల విసర్జన లేకుండా చేయాలన్నారు. ఆయా శాఖల అధికారులందరూ సమన్వయంతో బహిరంగ మలవిసర్జనను కట్టడి చేయాలన్నారు.మరుగుదొడ్ల వాడకంలో నీటి లభ్యత ముఖ్యంమని ప్రతి మరుగుదొడ్డికి నీటి సరఫరా ఉండేలా అధికారులు కృషి చేయాలన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లు లేని వారిని గుర్తించి వారందరికీ వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేయా లన్నారు. జిల్లాలో ఇంకను వ్యక్తిగత లేదా సామూహిక మరుగుదొడ్లు వాడని వర్గాలు మరియు ప్రాంతాలపై దృష్టి పెట్టి మరుగుదొడ్ల ప్రాముఖ్యతపై అవగాహన పెంచి ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు ఉపయో గించేలా కృషి చేయాలన్నారు. విద్యార్థులకు ఈ అంశంపై అవగాహన కల్పిస్తే తద్వారా వారి తల్లిదండ్రులు కూడా మరుగుదొడ్ల వాడకం పైఅవగాహన పెంచుకుంటారని, ఐసిడిఎస్, వైద్య శాఖ, డిఆర్డిఏ, డ్వామా అధికారులు వారి పరిధిలో మరుగుదొడ్ల వాడకంపై విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా 1400 మందికి మంజూరు చేసిన వ్యక్తిగత మరుగుదొడ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు కలెక్టర్ అందజేశారు. పారిశుద్ధ్య కార్యక్రమాలలో బాగా కృషి చేసిన గ్రామీణ, పట్టణ ప్రాంత పారిశుద్ధ్య వీరులను ఈ సందర్భంగా అధికారులతో కలిసి కలెక్టర్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ ప్రసన్న కుమార్, డీపీఓ బాలకృష్ణారెడ్డి, డ్వామా పీడీ వెంకట రత్నం, జిఎస్డబ్ల్యూఎస్ అధికారి లక్ష్మీపతి, డియంహెచ్ఓ డా.కొండయ్య, డిఆర్డిఏ, ఐసిడిఎస్ పిడీలు సత్యనారాయణ, రమాదేవి, డిఈఓ సుబ్రమణ్యం, సమాచార శాఖ డిపిఆర్ఓ పురుషోత్తం, మున్సిపల్ కమిషనర్ వాసు బాబు, వివిధ శాఖల జిల్లా అధికారులుపాల్గొన్నారు.

# విద్యార్థులు బాల కార్మికులుగా మారిన వేళ..



వేముల, మేజర్‌న్యూస్: విద్యార్థులు బాల కార్మికులుగా మారిన వేళ అది.. పాఠాలు నేర్పాల్సిన ఉపాధ్యాయులు విద్యార్థులకు పనులు చెబుతున్నారు. విద్యార్థులు చదువులమని పనులు చేయాల్సి వస్తోంది. ఒకవైపు బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. కానీ ఆచరణలో మాత్రం అది సాధ్యం కాలేదని విద్యార్థులు రుజువు చేస్తున్నారు వేముల మండలం లోని స్థానిక వేముల లోని వేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం చోటు చేసుకున్న ఈ ఉదంతం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది.గత ప్రభుత్వం లో విద్యార్థుల చదువుకోసం ప్రత్యేక శ్రద్ధ పెట్టీ అటు నాడు.. నేడు పనులు చేపట్టి విద్యార్థులకు మంచి చదువుకోసం వారి చేత ట్యాబ్ లు పట్టించారు...కానీ నేడు అదే విద్యార్థుల చేత ఉపాధ్యాయులు పార గోళం పట్టించడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తుంది.వేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అటు కడప పులివెందుల ప్రధాన రహదారి పక్కన ఉంటుంది,అలాగే పాఠశాల మీదుగా ఎంపిడిఓ కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయానికి, అగ్రికల్చర్, సచివాలయం,శ్రీ శక్తి భవనం,ఉపాధి కార్యాలయం,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకి వేల సంఖ్యలో ప్రజలు వస్తూ పోతూ ఉంటారు కనీసం ఎవరైనా పిల్లల తల్లిదండ్రులు చూసి బాధపడతారని ఆలోచించకుండా ఇలా చేయడం ఏంటి అని ,అదే ఉపాధ్యాయుల పిల్లలు అయితే వారితో పనులు చెపిస్తారా,విద్యార్థులకు మంచి చదువులు చెప్పి వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయులు వారి చేత వెట్టి చాకిరి పనులు చేపించడం ఎంత వరకు సమంజసం పార గోళం తో పనులు చేస్తూ మన్ను చెత్త ఎత్తడం లో పిల్లలకు ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు.ప్రభుత్వాలు ఓ పక్క కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలకు అన్ని రకాల వసతులు కల్పిస్తున్నామని చెబుతున్నప్పటికీ ఇక్కడున్న అధికారుల నిర్లక్ష్యం మూలంగా విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారని వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి విద్యార్థులతో వెట్టిచాకిరి చేయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, స్థానికులు,విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.దీనిపై మండల విద్యాశాఖ అధికారులు,జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులు స్పందించి చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, స్థానికులు,విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.

# దళితుల భూముల్లో రస్తాలు పట్టించుకోని అధికారులు

**ఇసుక బకాసురుల పై చర్యలు తీసుకోవాలని తహసిల్దార్‌కు ముద్దంవారిపల్లె దళితుల పిర్యాదు**



కలసపాడు మేజర్ న్యూస్: కలసపాడు మండలం లోని పిడుగు పల్లె గ్రామ పంచాయతీ లోని ముద్దంవారి పల్లె దళితులు తమ భూములలో ఇసుక తరలిస్తూ మా పొలం దున్నడానికి కూడా పనికి రాకుండా కొంతమంది తమ ఇష్టానుసారంగా ఇసుక దోసుకుంటున్న దోపిడీ దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళ వారం కలసపాడు మండల తాసిల్దార్ కు మద్దంవారిపల్లె గ్రామ ప్రజలు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్వకాలం నుండి దళితులమైన మాకు పిత్రార్జితంగా వచ్చిన ఈనామ్ భూములలో నుండి శంఖవరం గ్రామ పొలం సర్వే నెంబర్,30,31,8, 2795 నుండి 4 వ సర్వే నంబర్ వరకు అనగా కుంట కట్ట నుండి 4 సర్వే నెంబర్ వరకు రస్తా ను ఏర్పాటు చేసి తరువాత నాలుగు భాగాలు గా కొలతలు వేయించాలి. సర్వేనెంబర్ 8, ముసలయ్య పట్టా తన వారసులకే దక్కే విధంగా చర్యలు తీసుకో వాలనీ కోరారు. అక్రమంగా ఆన్లైన్ చేసుకున్న వారి పేర్లను డిష్పూట్ లో పెట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ముద్దంవారిపల్లె గ్రామ ప్రజలు సగిలి ఓబయ్య ,సగిలి ఫ్రాన్సిస్ , కొడవటి కంటి గురయ్యా సగిలి గురయ్యా, సగిలి రాజశేఖర్, గంగిపొగు చిన్న వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీలపై జరుగుతున్న అఘాయిత్యాలు అనే అంశంపై వకృత్వ పోటీలు

**గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జి.తులసమ్మ**



కమలాపురం, మేజర్‌న్యూస్: కమలాపురం శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా 6వ రోజు ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమలాపురం గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ జి తులసమ్మ ఇందిరాగాంధీ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. తర్వాత ప్రిన్సిపాల్ లైబ్రరీ ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో జూనియర్స్ సీనియర్స్ విద్యార్థుల చే స్త్రీలపై జరుగుతున్న అఘాయిత్యాలు అనే అంశంపై వకృత్వ పోటీలు నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో 65 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమానికి గురుకుల పాఠశాల సిబ్బంది మరియు గ్రంథాలయాధికారి ఎస్.నాగాంజలి పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం



కలసపాడు, మేజర్‌న్యూస్ : కలసపాడు మండలంలోని పలు గ్రామపంచాయతీలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు మంగళవారం వరల్డ్ టాయిలెట్ డే సందర్భంగా ఎంపీడీవో మహబూబ్ బీ ఆధ్వర్యంలో వారికి శాలువాతో సత్కరించారు.. ఈ సందర్భంగా ఎంపీడీవో మహబూబ్ బీ మాట్లాడుతూ గ్రామలలో పరిశుభ్రంగా ఉండాలంటే పారిశుద్ధ్య కార్మికులు ఎంతో కష్టపడతారన్నారు. అని వారన్నారు .. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ఆర్ డబ్ల్యు ఎస్ ఇంజనీర్ రాము పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# ఉక్కు ఫ్యాక్టరీ పనులు ప్రారంభించక పోతే ఆందోళన తప్పదు- సిపిఎం




జమ్మలమడుగు రూరల్ మెజర్ న్యూస్: జమ్మలమడుగు సిపిఎం పట్టణ మహాసభలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రామ్మోహన్, బి. మనోహర్, సిపిఎం పట్టణ మూడవ మహాసభల సందర్భంగా ర్యాలీ ప్రదర్శన జరిగింది. అనంతరం మహాసభ ప్రతినిధుల మహాసభ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. మనోహర్ , ఏ.రామ్మోహన్ , హాజరై వారు మాట్లాడుతూ జమ్మలమడుగు నియోజవర్గంలో ఉక్కు ఫ్యాక్టరీ శిలాఫలకాలకే పరిమితమైందని వారు తెలిపారు. ఎన్నికల ముందు పాలకులు ఒక్క ఫ్యాక్టరీ కోసం ప్రారంభిస్తామంటున్నారే గానీ ఇంత వరకు అతిగతి లేదని వారు తెలిపారు జమ్మలమడుగు నియోజవర్గం పారిశ్రామికంగా అభివృద్ధి కోసం రానున్న కాలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలకు శ్రీకారం చుడుతున్నట్లు వారు తెలిపారు. గండికోట నిర్వాసితులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించడంలో పాలక ప్రభుత్వాలు విఫలం చెందుతున్నాయని వారు ధ్వజమెత్తారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని వారు తెలిపారు. పాలక ప్రభుత్వాలు విద్యుత్ ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో ప్రజలపై బాలాలు చేస్తున్నారని స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. జమ్మలమడుగు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం సిపిఎం పనిచేస్తుందని వారికి తెలిపారు ఈ మహాసభలు గత మూడు సంవత్సరాల కాలంలో పార్టీ చేసిన పోరాటాల ఉద్యమాలను సమీక్షించి భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకోవడం జరిగిందన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దస్తగిరి రెడ్డి , పాల్గొనడం. అనంతరం నూతన పట్టణ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. సిపిఎం పట్టణ నూతన కార్యదర్శి జి ఏసుదాసు, పట్టణ కమిటీ సభ్యులు ఏ. వినయ్ కుమార్, డి.విజయ్, వై నరేంద్ర, కే కుమార్, హుస్సేన్ వలి, రాజు, పార్టీ సభ్యులు వై అబ్రహం కమల్ భాష , దివాకర్, మోష ,మన్సూర్ , దస్తగిరి, రమేష్, నన్నే , విజయ్ పాల్గొనడం జరిగింది.

# కడపలో కమిషనర్ మనోజ్ రెడ్డి మార్నింగ్ విజిట్



కడప కార్పొరేషన్, మేజర్‌న్యూస్: కడప నగరంలో మంగళవారం కమిషనర్ మనోజ్ రెడ్డి మార్నింగ్ విసిట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆర్టీసీ బస్టాండ్ మరియు పద్మశాలి కళ్యాణ మండపం ప్రాంతాలను ఇంజనీరింగ్ అధికారులు టౌన్ ప్లానింగ్ విభాగ అధికారులతో కలిసి పరిశీలించారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద నుండి డిస్టిక్ కోర్టు వరకు జరుగుతున్నటువంటి డ్రైనేజీ పనులను పరిశీలిస్తూ వస్తున్నటువంటి వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ పనులను పూర్తి చేయాలని పనుల నందు నాణ్యత లోపాలు లేకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. వర్షపు నీరు మరియు మురికి నీరు సజావుగా వేలుటకు లెవెల్స్ ఆధారముగా పనులను పూర్తి చేయాలని ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలక్కుండా తగు చర్యలు తీసుకోవాల్సినదిగా ఇంజనీరింగ్ అధికారులు మరియు టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆదేశించారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్నటువంటి వర్షపు నీటిని తొలగించుటకు తగిన ప్రణాళికలను తీసుకోవాల్సిందిగా అధికారులకు ఆదేశించారు. బస్టాండుకు వచ్చు ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు సూచించారు. అదేవిధంగా అంబేద్కర్ సర్కిల్ వద్ద నుండి రైల్వే స్టేషన్ కి వెళ్ళు మార్గం వద్ద తగిన ప్రణాళికలతో డ్రైనేజీ నిర్మాణ పనులను చేయవలసినదిగా ఇంజనీరింగ్ మరియు టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆదేశించారు. అనంతరం నగరం నందు ప్లాన్ అప్పుడు వలసలను అధికారులు స్వయంగా వెళ్లి సర్వే చేసి అనంతరం వాటి యొక్క అప్రూవలను ఇవ్వవలసిందిగా ఆదేశిస్తూ, ప్లాన్ అప్రూవల్ లో భాగంగా పద్మశాలి వద్ద జరుగుతున్నటువంటి నిర్మాణ పనులను పరిశీలిస్తూ ఆ యొక్క ప్లాన్ అప్రూవల్ యొక్క పనులను చేపట్టారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎం మనోజ్ రెడ్డి గారు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ధనలక్ష్మి గారు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేణుగోపాల్ గారు, టౌన్ బాండింగ్ ఆఫీసర్ రత్నకుమార్ గారు మరియు నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు

### రియల్ ఎస్టేట్ వ్యాపారి కొమెర హరినాథ్



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలోని శ్రీ మిట్ట మల్లేశ్వర దేవస్థానం వద్ద మంగళవారం మధ్యాహ్నం అయ్యప్ప స్వాములకు రియల్ ఎస్టేట్ వ్యాపారి కోమెర హరినాథ్ భిక్ష ఏర్పాటు చేశారు.అయ్యప్ప భక్త మండలి ఆధ్వర్యంలో ప్రతి రోజు మధ్యాహ్నం అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా కడప రోడ్డు లోని హనుమాన్ నగర్ లో నివాసం వుంటున్న రియల్ ఎస్టేట్ వ్యాపారి కొమెర హరినాథ్ ఆయన సతీమణి లక్ష్మి దేవి లు అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేసి స్వయంగా వారు స్వాములకు వడ్డించడం జరిగింది.భిక్ష ఏర్పాటు చేసిన హరినాథ్ దంపతులను అయ్యప్ప భక్తమండలి ఆధ్వర్యంలో వేద పండితులు రుద్ర స్వామి,గురు స్వామి శివారెడ్డి లు శాలువా కప్పి అభినందిస్తూ స్వామి వారి ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో హరినాథ్ కుటుంబ సభ్యులు కొమెర వెంకట కుళ్ళాయప్ప, శిరీష,వెంకట్ లక్ష్మి, అయ్యప్ప స్వాములు, తదితరులు పాల్గొన్నారు.



## రూ.15 లక్షలతో సీసీ రోడ్ల పనులు



మైదుకూరు, మేజర్‌న్యూస్:మైదుకూరు మండలం తిప్పిరెడ్డి పల్లి గ్రామంలో మంగళవారం సిసి రోడ్ల పనుల కార్యక్రమంలో భాగంగా మైదుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు టిడిపి మాజీ మైదుకూరు సింగల్ విండో అధ్యక్షులు చీకిరి చిన్న వెంకటసుబ్బయ్య (సివిఎస్) పోకల వెంకట ప్రసాద్ (డీలర్)ఆధ్వర్యంలో దాదాపు 15 లక్షల సీసీ రోడ్ల పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిప్పిరెడ్డిపల్లె గ్రామ ప్రజలు చీకిరి సుబ్బరాయుడు కసెట్టి సురేంద్ర కోటయ్య గారి గురయ్యా బైరిశెట్టి చంటి గురప్ప పోతురాజు అంగడి వెంకటయ్య పోకల మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాల పై విద్యార్థులకు అవగాహన సదస్సు

చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ : 57వ జాతీయ గ్రంథాలయలను పురస్కరించుకొని చింతకొమ్మదిన్నె జిల్లా పరిషత్ హై స్కూల్ నందు 8.9 మరియు10 తరగతిచదివే విద్యార్థులకు గ్రంథాలయాలు వాటి ఉపయోగాలపైవకృత్వ పోటీలో నిర్వహించారు, ముందుగా హిందీ పండిట్ శోభారాణి తొలి మాజీ మహిళా ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేస్సి ఘన నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమంలో గంగాధర్ రెడ్డి మరియు గ్రంథాలయ అధికారి ఇబ్రహీం,ఉపాధ్యాయురాళ్ళు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సెనగ రైతులకు ముందస్తు కషాయాల తయారీ

### మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి



లింగాల, మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని అక్కుల గారి పల్లి గ్రామంలో మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ సెనగ రైతులకు పంటలకు ముందస్తు ప్రణాళికగా పురుగులు తెగుళ్ల నివారణ కొరకు కషాయాలు ద్రావణాలు కషాయాల దుకాణంలో ఉదయ కృష్ణారెడ్డి అనే ప్రకృతి వ్యవసాయ రైతు వివిధ రకాల కషాయాలను ద్రావణాలను తయారు చేయడం జరిగింది. దశపర్ని ద్రావణం పది రకాల ఆకులతో వేపాకు, కానుగా, ఉమ్మెత్త,జిల్లేడు, జామ, సీతాఫలం,మామిడి, తులసి, దానిమ్మ, పల్లేరు, ఉత్తరేణి,తంగేడు, మారేడు ఆకులను రెండు కేజీల చొప్పున తీసుకొని వెల్లుల్లి పొగాకు అల్లం పసుపు అన్ని ముద్దగా చేసుకొని వాటిలో 40 లీటర్ల మూత్రం జోడించి 200 లీటర్ల డ్రమ్ములు తగినంత నీళ్లు కలుపుకుని మురగబెట్టడం జరిగింది. ఇలాగా ముందస్తుగా తయారు చేసుకున్న అజ్ఞాస్త్రం, ఉమ్మెత్త ద్రావణం ఈ కషాయాలు పచ్చ పురుగు లద్దె పురుగు శనగపచ్చ పురుగు అన్నింటి పైన సమర్థవంతంగా అన్ని రకాల కూరగాయల పంటలు అన్ని రకాల పంటలకు పనిచేస్తుంది ఈ ద్రావణం ఆరు నెలల వరకు నిల్వ ఉంచుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎఫ్ ఏ నరసింహారెడ్డి, ఎంటి భాస్కర్ రెడ్డి, పిఆర్పి జయనాయక్, ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ యశోద,గంగ భవాని, రమణయ్యా, కాసింబీ, జయ లక్ష్మి రైతులు లక్ష్మీదేవి, బాల కృష్ణారెడ్డి, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యం.. ఇంటింటా సౌభాగ్యం కాంగ్రెస్‌తోనే సాధ్యం

### డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: ఇందిరమ్మ రాజ్యం మళ్ళీ రావాలన్న.. ఇంటింటా సౌభాగ్యం వెల్లి విరియాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమని కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. మంగళవారం ఇందిరమ్మ 107వ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ చరిత్రకారిని, చరితార్థురాలు అని కీర్తించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక, లౌకిక పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీకి 7 ఏళ్లు జాతీయ అధ్యక్షురాలిగా సేవలందించి పార్టీని పటిష్ఠం, విస్తృతం చేశారన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశానికి 16 ఏళ్లు ప్రధానిగా సేవలందించారన్నారు. ఇందిరమ్మ గొప్ప పరిపాలనాదక్షురాలని, గరీబి హటావో, 20 సూత్రాల కార్యక్రమం అమలు, బ్యాంకులు జాతీయకరణ, రాజభరణాల రద్దు, హరితవిప్లవం, పేదలకు భూముల పంపిణీ, డ్వాక్రా పథకం అమలు, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు, బంగ్లాదేశ్ విముక్తి ఇందిరమ్మ పరిపాలనదక్షతకు మచ్చుతునకలని అన్నారు. దేశ సమైక్యత, సమగ్రత, సార్వభౌమత్వం కోసం ఆత్మబలిదానం చేసిన అమరజీవి ఇందిరమ్మ అని తులసిరెడ్డి శ్లాఘించారు. ఇందిరమ్మ స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ బాట లాంటి అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాయని తెలిపారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలోని వైకాపా, టీడీపీ కూటమి ప్రభుత్వాలు ఇందిరమ్మ బాట నుండి పక్కకు తొలగి ప్రజా కంటక పాలన చేస్తున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలి.. అందుకు ప్రతి ఒక్కరూ అంకిత భావంతో కృషి చేయాలని తులసిరెడ్డి సూచించారు. సుబ్రమణ్యం, రామకృష్ణ, వేమారాజ, సుబ్బరాయుడు, బాషా, వెంకటేష్, నాగరాజు, వేమయ్య, సయ్యద్ బాషా, అమర్, ఉత్తన్న, మదార్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్‌కు రాకున్నా హాజరైనట్లు విద్యార్థి వేలిముద్ర

(మొదటి పేజీ తరువాయి)

హాజరు కాకుండా పోవడంతో అదే హాస్టల్లో కాంట్రాక్ట్ ఉద్యోగి అంతా తానే హాస్టల్ నిర్వహణ బాధ్యత చూసుకోవడం పరిపాటిగా మారింది. హాస్టల్ సంబంధిత అధికారి విధులకు హాజరు కాకపోవడంతో ఆ పేద విద్యార్థులకు మెనూ ప్రకారం విద్యార్థులకు అందించే ఆహారంతో పాటు వారికిచ్చే కాస్మోటిక్‌లో కోత విధించడంతో విద్యార్థులకు శాపంగా మారింది. మండల కేంద్రమైన కలసపాడు మండలంలో ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల చెందిన విద్యార్థులకువిద్యా వ్యాప్తి కోసం కృషి చేస్తూ, నిర్వహిస్తున్న సాంఘిక సంక్షేమ హాస్టలు వార్డెన్ విధులకు డుమ్మా కొట్టడంతో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ కులాల చెందిన విద్యార్థులు విద్యను అభ్యసించాలంటే గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంత పాఠశాలలకు వచ్చేందుకు వారి ఆర్థిక పరిస్థితులను గమనించిన అధికారులు అలాంటి విద్యార్థులు గుర్తించి మండల కేంద్రమైన కలసపాడులోనీ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హాస్టల్ నందు విద్యార్థులను అధికారులు చేర్పించినప్పటికీ అధికారుల నిర్వహణ లోపంతో హాస్టల్లో విద్యార్థులు నామమాత్రంగా ఉండడంతో ఇక్కడ పనిచేస్తున్న సిబ్బందికి మూడు పూలు ఆరు కాయల ఉన్నది . పిల్లలకు ప్రతి దినము మెనూ ప్రకారం పంపిణీ చేయవలసిన ఆహార పదార్థా లకు సంబంధించి విద్యార్థులు హాజరు కాకపోయినప్పటికీ వారు హాస్టల్లో ఉన్నట్లు సమీపంలోని పాఠశాలల వద్దకు వెళ్లి అక్కడే వారి వేలి ముద్రలు తీసుకొని హాజరైనట్టు రిజిస్టర్‌లో నమోదు చేసుకోవడం కోసమేరుపు సంబంధిత అధికారులు మామూళ్ల కోసం కకృతి పడి హాస్టల్ తనిఖీ చేయడం పట్ల నిర్లక్ష్యం వహించడంతో పేద విద్యార్థుల కడుపు కొట్టి వారికి సంబంధించిన నిత్యావసరాల సరుకులు పక్కదారిన పడుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఇటీవల కాలంలో హాస్టల్‌అధికారి పర్యవేక్షణ లేకపోవడంతో విద్యార్థులు సక్రమంగా హాస్టల్లో ఉండకుండా విద్యార్థులు తమ తమ ఇళ్ళకి వస్తున్నారని విద్యార్థుల తల్లిదం డ్రులు ఆరోపిస్తున్నారు. హాస్టల్లో సహాయకులుగా పనిచేస్తున్న సిబ్బంది సహకారంతో అధికారి హాస్టల్లో కివిద్యార్థులు రాకపో యున హాస్టల్ సిబ్బంది ప్రభుత్వ పాఠశాల వద్దకివెళ్లి హాస్టల్ విద్యార్థులతో హాజరైనట్టు చేగుర్తులు వేయిం చుకుంటూ వారిని అటునుండి అటే వారి ఇళ్లకు పంపు తున్నార న్న విషయం బట్టలు అయింది. ప్రతి దినము విద్యార్థులుపాఠశాలలోమధ్యాహ్న భోజనం పాఠశాలలోని తింటున్నారని . కానీ సంబంధిత అధికారులు హాస్టల్లో విద్యార్థులకు భోజన సదుపాయాలు కల్పిస్తున్నామని దొంగ లెక్కలు రాసుకొని వేలాది రూపాయలు అక్రమం గా వార్డెన్ హాస్టల్లో పనిచేస్తున్న సిబ్బంది నొక్కే యడం వారికి వరంగా మారింది పాఠశాల వద్ద వెళ్లిహాస్టలకి రాని విద్యార్థులచే హాస్టల్లో ఉన్నట్లు హాజరు వేసుకొని పబ్బము గడుపు కుంటు న్నారు. ప్రతిదినముహాస్టల్లో పనిచేస్తున్న వర్కర్లు బాధ్యతగా ప్రతిరోజు ఉదయం సాయంత్రం పాఠశాలలకు విద్యార్థు లు వెళ్లిన ప్పుడు మరల సాయంత్రం హాస్టల్‌కు వచ్చిన విద్యార్థులకి సిబ్బంది హాజరు నమోదు చేసుకోవాలి.. కానీ అలా కాకుండా సిబ్బంది పాఠశాల వద్దలకే వెళ్లి హాజరు వేసుకొని వారిని హాస్టల్ కి కాకుండా ఇంటికి %ఇ%పంపిస్తున్నారని విమర్శలు వెలుగు చూస్తున్నాయి. .విద్యార్థులు తమ ఇంటి వద్ద నుండి పాఠశాలకు రావడానికి ఇబ్బందికరంగా ఉందన్న మాట అటుంచి విద్యార్థు లపై వార్డెన్ పర్యవేక్షణ లేకపోవడంతో తమ పిల్లలు విద్యాబుద్ధులు నేర్చుకొని భవిషత్తు లో ఉన్నత స్థానాన్ని పొందాలని భావించిన తల్లి తండ్రుల ఆశను నీరుగారుస్తూ న్నారని సమాజంలో విద్యార్థి దశలో ఉన్న మనికూడా మరచి పోయి ఇటు తల్లిదండ్రులు చెప్పిన మాటలువినకుండా చెడిపోతున్నరని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు ఎటు పోతే మాకేంటని అధికారులు నెల వచ్చేసరికి మా జీతభత్యా లతోపాటు అక్రమార్జన సంపాదన మాకు ముడుతు న్నాయని ఆలోచనతో విద్యార్థులను పట్టించుకోకపోవడంతో చెడు వ్యసనాలు బానిసకు లోను అవుతారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు దృష్టి సారి%శీ%చి. యువతను సరైన మార్గంలో నడిపించాల్సిన ఎస్సీ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లు ఏమాత్రం విద్యార్థుల పట్ల శ్రద్ధ చూపకుండా తమకున్న వర్కర్లతో అడ్డదిడ్డల హాజరు వేసుకుంటూ విద్యార్థుల జీవితాన్ని నాశనం చేస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి హాస్టల్ వార్డెన్ సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉన్నారంటూ విమర్శలువెల్లువెత్తుతున్నా యి ఈ విషయాలపై జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని కట్టుదిట్టమైన విధానాన్ని ఏర్పాటు చేసి విధులకు హాజరుకాని వార్డెన్లపై, కఠిన చర్యలు తీసుకోవాలని పలువు రు కోరుకుంటున్నారు. సాంఘిక సంక్షేమ హాస్ట ల్లో విద్యార్థుల విద్యా విధానంపై ప్రత్యేక దృష్టి సారించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు . ఇప్పటికైనా విద్యార్థులకు సంబంధించి హాస్టల్ కి రాణి విద్యార్థులు నమోదు చేసుకుని అక్రమ సంపాదన చేస్తున్న వార్డెన్ పై చర్యలు తీసుకోవాలి పలుకు కోరుకుంటున్నారు. ఈ విషయంపై వార్డెన్‌ని సూర్యా ప్రతినిధి వివరణ కోరగాగతంలో విధులు నిర్వహించిన వార్డెన్ కన్నా కన్నా నేను ఎంతో మేలు అని చెప్పడం కోసమేరుపు.

# జీవన ఎరువులతో వ్యవసాయంలో చక్కటి ఫలితాలు

**- ఏఓ నాగప్రసాద్,హెచ్.ఓ.ఈశ్వర్ ప్రసాద్ రెడ్డి**



మదనపల్లె,మేజర్ న్యూస్: మండలంలోని బొమ్మనచెరువు, కోట వారిపల్లి రైతు సేవా కేంద్రాల వద్ద మంగళవారం పొలం పిలుస్తోంది కార్య క్రమం నిర్వహించారు.ఇందులో భాగంగా వ్యవసాయ అధికారితోపాటు, మదనపల్లి హెచ్.ఓ.ఈశ్వర్ ప్రసాద్ రెడ్డి బృందం పొలాలను పరిశీలించి రైతులకు సస్యరక్షణ చర్యల గురించి వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయంలో రైతులు జీవన ఎరువులు తప్పక వాడవలెనని సూచించారు.వరి,కూరగాయల పైరులను పరిశీలించి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని తెలియజేశారు.రబీకి సంబంధించి డిసెంబర్ 15లోగా పంటల బీమా చేసుకోవాల్సిందిగా సూచించారు.వరి,వేరుశనగ పంటలకు ఎకరానికి రూ.96,టమోటా పంట ఎకరానికి రూ.1600 చెల్లించి సి.ఎస్.సిలలో నమోదు చేసుకోవాలని తెలిపారు. రబీ ఈ-పంట నమోదును త్వరలోనే చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కిసాన్ డ్రోన్ ఫైలట్, ప్రకృతి వ్యవసాయంపై రైతు లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సెరికల్చర్ ఆఫీసర్ రసూల్,వీహెచ్ఏ శ్రీదేవి,వీఏఏ వనిత రైతులు పాల్గొన్నారు.

# విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో ఇంటర్నషిప్ డ్రైవ్



కురబలకోట,మేజర్ న్యూస్ : అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ చివరి సంవత్సరం విద్యార్థులకు సోమవారం బెంగుళూరుకు చెందిన "టాప్ అకాడమీ" కంపెనీతో ఇంటర్నషిప్ డ్రైవ్ జరిగినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. రమణా రెడ్డి తెలిపారు.ముందుగా కంపెనీ హెచ్.ఆర్.హర్షిత్ విద్యార్థులకు వారు ఎంపికయిన తరువాత చేయాల్సిన పని గురించి వివరించారు. అనంతరం విద్యార్థులకు అర్థమేటిక్ అండ్ రీసనింగ్ ఎగ్జామ్ నిర్వహించి అందులో 70 మంది విద్యార్థులను ఎంపిక చేసుకొని,జామ్ సెషన్ నిర్వహించి అందులో 35 మంది విద్యార్థులను ఎంపిక చేసుకుని,చివరిగా హెచ్.ఆర్ రౌండ్ నిర్వహించి 20 మంది విద్యార్థులను ఎంపిక చేసుకున్నారు.ఎంపిక అయిన విద్యార్థులు సాఫ్ట్వేర్ డెవలపర్ ఇంటర్న్గా పని చేయాల్సి ఉంటుందని, ఇంటర్నషిప్ ముగిసిన తరువాత వారికి మూడు లక్షల వరకు సంవత్సరానికి జీతం ఉంటుందని ప్లేస్మెంట్ ఆఫీసర్ కేదార్ గౌరవ్ తెలిపారు.ఎంపికయిన విద్యార్థులను కళాశాల చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి,ప్లేసెమెంట్ ఆఫీసర్ కేదార్ గౌరవ్,"టాప్ అకాడమీ" హెచ్ఆర్ హర్షిత్,బీటెక్ అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన




మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మండలంలోని తట్టివారిపల్లి పంచాయతీ నందు సత్సంగ్ ఫౌండేషన్,స్వాస్థ్య హాస్పిటల్ సౌజన్యంతో మరియు తట్టివారిపల్లె సర్పంచ్ దీపా వేమారెడ్డి సహాయ,సహకారంతో మంగళవారం తట్టివారిపల్లె సచివాలయంలో ఉచిత గుండె,ఉచిత వైద్య పరీక్ష శిబిరం నిర్వహించారు.ఈ శిబిరానికి తట్టివారిపల్లె, చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి పరీక్షలు చేయించుకున్నారు.ఈ శిబిరానికి వచ్చిన వారందిరికి స్వాస్థ్య హాస్పిటల్ వారు ఉచితంగా వారానికి సరిపడా మందులు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ దీపా వేమారెడ్డి మాట్లాడుతూ పంచాయతీ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తున్నా మన్నారు.స్వాస్థ్య ఆసుపత్రి వారి సౌజన్యంతో ఈ వైద్యశిబిరం నిర్వహించడం జరిగిందని, చాలామంది ప్రజలు ఈ శిబిరానికి విచ్చేసి పరీక్షలు నిర్వహించు కోవడం జరిగిందని,వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడంతో పాటు వైద్యులు సలహాలు అందించడం జరిగిందన్నారు.గ్రామంలో మెరుగైన పారిశుధ్య చర్యలు చేపట్టడం జరిగిందని,ముందు మరిన్ని వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు అండగా నిలుస్తామన్నారు.ఈ వైద్య శిబిరాన్ని జయప్రదం చేసిన స్వాస్థ్య వైద్యులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ ఉమేష్, డాక్టర్ చిద్విలాస్ స్వాస్థ్య హాస్పిటల్ సిబ్బంది ఫీల్డ్ ఆఫీసర్ పవన్,ముంబై దుర్గా పాల్గొన్నారు.

# మానసిక వికాసానికి గ్రంథాలయాలు దోహదపడతాయి



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పట్టణంలోని సిటీఎం రోడ్డు నందు గల శాఖ గ్రంథాలయంలో మంగళవారం మహిళలకు ఆటల పోటీలు ఏర్పాటు చేశారు.గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంత కుమారి అధ్యక్షత వహించగా ప్రముఖ సైక్రియాట్రిస్ట్ డాక్టర్ రాధిక హాజరయ్యారు.ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని తెలియ జేస్తూ, పోషక పదార్థాలు తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని మరియు శారీరకం గా పరిశుభ్రతను పాటించాలని తెలియజేశారు. అనంతరం డాక్టర్ అలేఖ్య మాట్లాడుతూ హ్యాండ్ వాష్ ఎలా చేయాలని పిల్లల చేత చేయించారు. పోర్డ్ లలితమ్మ మాట్లాడుతూ ఈ దేశానికి సంపద మీరేనని చెప్పారు. కష్టపడి చదివితే మంచి భవిష్యత్ ఉంటుందని పిల్లలందరూ 100 చెల్లించి గ్రంథాల యంలో సభ్యత్వం తీసుకోవాలన్నారు. పూర్ణిమ మాట్లాడుతూ బ్యాంకులో పిల్లల కు ఉపయోగపడు ఆప్షన్ గురించి వివరించి చెప్పారు. వై.శ్రీనివాసులు రెడ్డి,రిటైర్డు బ్యాంక్ మేనేజర్ రూ.4 వేలు పిల్లల సభ్యత్వం కొరకు గ్రంథాలయ అధికారికి అందజేశారు.చివరిగా వ్యాస రచన పోటీలో విజేతలైన బాపూజీ స్కూల్ పిల్లలకు బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. పోర్డ్ లలితమ్మకి, డాక్టర్ రాధిక,పూర్ణిమలని గ్రంథాలయం తరపున ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో టీఎస్ఏ కృష్ణమూర్తి,డాక్టర్ గొల్లపూడి తిరుపతిరావు,విశ్రాంత ఉపాధ్యాయులు రెడ్డెప్ప,మహిళా డిగ్రీ కాలేజి విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠకులు గ్రంథాలయ సిబ్బంది శిరీష,జయమ్మ పాల్గొన్నారు.

# ఎంపీసీ అకౌంట్ల పై ఉద్యోగులు సహకరించండి

**ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి**



తంబళ్లపల్లె నవంబర్ 19 మేజర్ న్యూస్ తంబళ్లపల్లె మండలం లో ఎంపీసి అకౌంట్లు చేయించడంలో సచివాలయ సిబ్బంది పోస్టల్ డిపార్ట్మెంట్ కు సహకరించాలని ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి సూచించారు. మంగళవారం ఆయన మండలంలోని కుక్క రాజు పల్లి, కోటకొండ, గోపి దిన్నె, కొటాల పంచాయతీలలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎంపీసీ అకౌంట్లు ప్రతి కుటుంబానికి కలిగి ఉండేలా చూడాలని ప్రతి లబ్ధిదారుల వద్ద రూ 200 డిపాజిట్ చేయించి అకౌంట్ ఓపెన్ చేయించాలని సూచించారు. అనంతరం పంచాయతీల పనితీరు, గ్రామాలలో తాగునీరు, పారిశుద్ధ్యం, వీధిలైట్లు, మౌలిక సదుపాయాల నిర్వహణపై ఆరా తీశారు. సచివాలయ సిబ్బంది నిత్యం గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందించి పరిష్కారానికి సర్పంచులు, ఎంపీటీసీలు, అధికార పార్టీ నాయకుల సమన్వయంతో పరిష్కరించాలన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు గేట్, పీఎస్‌యు పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలి




కురబలకోట,మేజర్ న్యూస్ : మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు మంగళవారం ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగము వారు ఐఐఐసీ మరియు ఐఈఈఈ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు అతిథి ఉపన్యాసాన్ని గేట్ మరియు ప్రభుత్వ రంగ సంస్థ (పీ.ఎస్.యు) కెరీర్ గైడెన్స్ ప్రోగ్రామ్" ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ ఫ్యాకల్టీ జితేంద్ర తివారీ,మేడ్ ఈజీ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు గేట్ పరీక్షా ద్వారా ప్రతిష్టాత్మక ఐఐటీల్లో ఎంటెక్,ఇంటిగ్రేటెడ్ ఎంటెక్ ం పీహెచీల్లో ప్రవేశాలతోపాటు ప్రభుత్వ రంగ సంస్థల్లో (పీఎస్ యూ) ఎంట్రీ లెవల్లో ఇంజనీర్ ఉద్యోగాలకు సైతం గేట్ స్కోర్ ప్రామాణికంగా నిలుస్తోందన్నారు.గేట్ పరీక్షలో ప్రతి ఏటా ఏదో ఒక మార్పు కనిపిస్తోంది.ఈ ఏడాది కొత్తగా డేటా సైన్స్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పేపర్ను ప్రవేశపెట్టారన్నారు. అనం తరం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కూడా ఇలాంటి పరీక్షలకు సన్నద్ధం కావాలన్నారు.ఈ కార్యక్రమంలో ఈఈఈ విభాగాధిపతి డాక్టరు పవన్కుమార్, ఎం.వెంకటేష్,అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు తోడుగా వెలుగు సంస్థ




మదనపల్లె,మేజర్ న్యూస్ : అమ్మచెరువు మిట్ట నందు గల వెలుగు సంస్థ ఆవరణంలో వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్ రెడ్డి,తంబళ్లపల్లి టిడిపి ఇంచార్జి జయచంద్ర రెడ్డి ఆదే శాల మేరకు మంగళవారం తంబళ్ల పల్లి మండలం, బలకవారిపల్లిలో నివాసముంటున్న చుక్క శంకరప్ప (55) దివ్యాంగునికి హియరింగ్ ఎయిడ్ మరియు మదనపల్లి మండలం,చిప్పిలిలో నివాసం ఉంటున్న ఎస్.పెద్ద నరసింహులు (70) వృద్ధునికి సిపి చైరును వెలుగు ప్రాంగణంలో అందజేశారు.ఎంతో సేవ దృక్పథంతో ఈ ఉపకరణా లను అందించినందుకు ఎస్.పెద్ద నరసింహులు, చుక్క శంకరప్పలు ఉదయ్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 107 జయంతి

పీలేరు మేజర్ న్యూస్ భారతరత్న మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 107వ జయంతి పురస్కరించుకొని ఎన్.ఎస్.యూ.ఐ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ ఎన్.ఎస్.యూ.ఐ విద్యార్థి సంఘాన్ని స్థాపించి నేడు సామాన్యులను నాయకులుగా తీర్చిదిద్ది దేశ వ్యాప్తం గా అనేక మందిని ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా ముఖ్య మంత్రులు అవ్వడానికి అవకాశాన్ని కల్పించాలని గుర్తుచేసుకున్నారు. అదేవిధంగా దేశంలో పేదరిక నిర్మూలనకు గరీబీ హటావో, 20 సూత్రాల పథకం, బ్యాంకుల జాతీయకరణ రాజభరణాల రద్దు,దేశానికి అణు సాంకేతిక విప్లవానికి పునాదివేసిన ఇందిరాగాంధీ భారత ప్రజలకు చిరస్మరణీయురాలని కొనియాడారు. ఐరన్ లేడీ గా దేశం అభివృద్ధి పథంలో నడవడానికి విశేష కృషి జరిపి, దేశం కోసం అసువులు బాసిన ఇందిరాగాంధీ త్యాగం మరువలేనిదని కొనియాడారు. ఆమె మనవడు రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ రాజ్యం నెలకొల్పు తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల్,లోకేష్,శివ తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత

## ఆధార్ కేంద్రాలను తరచూ తనిఖీ చేయాలి

### జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



గాలివీడు, మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి కార్యాలయం మరియు పి జి ఆర్ ఎస్ ద్వారా అందిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు వేగవంతంగా పరిష్కరించాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి మండల స్థాయి అధికారులను ఆదేశించారు. మంగళవారం గాలివీడు ఎంపీడీఓ కార్యాలయాలలో కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా సీఎమ్ఓ పీజీఆర్ఎస్ దరఖాస్తులు, రెవిన్యూ సేవలల్లో భాగంగా మ్యుటేషన్లు, చుక్కల భూములు, ఫ్రీ హోల్డ్ భూముల రిజిస్ట్రేషన్, విద్యార్థులకు అపార్ ఐడి జనరేషన్, హౌసింగ్ జియో ట్యాగింగ్, ఎన్ సిపిఐ బ్యాంక్ అకౌంట్లకు ఆధార్ లింక్ తదితర అంశాలలో మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీఎంఓ, పిజిఆర్ఎస్‌లో అందిన పిర్యాదులపై అధికారులు క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లాలన్నారు. అర్జీదారులతో స్వయంగా మాట్లాడి నిష్పక్షపాతంగా విచారణ చేసి పారదర్శకంగా పరిష్కరించాలని ఆదేశించారు. హౌస్ హోల్డ్ జియోట్యాగింగ్, ఆధార్ లింకేజీపై సంబంధిత అధికారులతో సమీక్షించి, పనుల్లో వేగం పెంచాలని, పురోగతిని మెరుగుపరచాలని ఆదేశించారు. మండలంలో గృహ నిర్మాణ పురోగతికి సంబంధించి పలు సూచనలు చేశారు. గ్రామాల వారీగా దశల వారీగా ఎల్ఎల్, బిబిఎల్, బిఎల్, ఆర్ఎల్, ఆర్సి స్థాయి ల్లో గృహ నిర్మాణం ప్రగతిపై సమీక్షించి, లబ్ధిదారులను చైతన్య పరచడం ద్వారా పురోగతిని మెరుగుపరచాలని సూచించారు. రీచ్‌ల నుంచి ఇసుకను ఏ వ్యక్తి కూడా యంత్రాలు వినియోగిం చవద్ద ని, దీనిపై తగిన విధంగా పర్యవేక్షణ చేయాలని తహాశీల్దార్, ఎంపీడీఓ, హౌసింగ్ ఇంజినీర్లను ఆదేశించారు. ఒకవేళ ఎవరైనా నిబంధనలు అతిక్రమించి ఇసుకను యంత్రాలతో తోడడం, టిప్పర్లతో తరలించడం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సదరు యంత్రాలు, జేసీబీలను సీజ్ చేసి జరిమానాలు విధించాలన్నారు. విద్యార్థుల అపార్ ఐడి జనరేషన్‌కు సంబంధించి పనిని వేగవంతం చేయాలని ఆదేశించారు. వీఆర్వో మరియు పంచాయతీ సెక్రెటరీ వారి పరిధిలోని ప్రతి కాలేజీ స్కూల్ తప్పనిసరిగా సందర్శించాలన్నారు. పనిని వేగవంతం చేయడానికి పాఠశాలలు కళాశాలల నుండి అపార్ పూర్తి చేయని డేటాను పొంది ఎంతమందికి ఐడి జనరేట్ అయింది, ఎంతమందికి కాలేదన్న వివరాలు తెలుసుకొని, ఎవరికైతే డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ లేక ఇంకనూ అపార్ ఐడి జనరేట్ కాలేదో అలాంటివారికి పంచాయతీ సెక్రటరీలు రికార్డు మేరకు లేట్ బర్త్ సర్టిఫికేట్ ఇవ్వాలన్నారు. ఒకవేళ రికార్డు లేకపోతే నాన్ అవైలబిలిటీ సర్టిఫికెట్ ఇచ్చి, వాళ్ల చేత లేట్ బర్త్ సర్టిఫికెట్ కొరకు దరఖాస్తు చేయించాలన్నారు. వీఆర్వోలు లేట్ బర్త్ సర్టిఫికెట్ జారీ కొరకు నోటరీని అడగవద్దని కలెక్టర్ స్పష్టంగా పేర్కొన్నారు. ఎవరైనా నోటరీ అడిగినట్లు తమ దృష్టికి వస్తే తప్పని సరిగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏ విద్యార్థి లేదా తల్లిదండ్రులు అపార్ ఐడి లేదా ఆధార్ దిద్దుబాట్లు పొందడంలో లేదా ఏ రకమైన సర్టిఫికేట్‌లను పొందడంలో ఇబ్బంది పడకూడదని సూచించారు. తహాశీల్దార్, ఎంపిడిఒ, డిటిలురోజూ ఆధార్ కేంద్రాలను తనిఖీ చేయాలని ఆదేశించారు.

**సర్వే రాళ్లపై బొమ్మలు, చిత్రాలు త్వరితగతిన తొలగించండి**

రీ సర్వేలో భాగంగా గత ప్రభుత్వ హయాంలో సరిహద్దు, సర్వే రాళ్లపై ఉన్న చిత్రాలను, అక్షరాలను పూర్తిగా తొలగించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం గాలివీడు మండలంలోని ప్యారంపల్లి గ్రామంలో సర్వే రాళ్ల పై అక్షరాలు, బొమ్మలు చెరిపి వేసే కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. మొత్తం మండలంలో ఎన్ని సర్వే రాళ్లు ఉన్నాయి, ఎంత శాతం పని పూర్తయిందని కలెక్టర్ ప్రశ్నించగా ప్యారంపల్లి, ఎగువ గొట్టివీడు, గుండ్ల చెరువు ఈ మూడు గ్రామాల్లో 5600 సర్వే రాళ్లు ఉన్నాయని, ఒక రోజుకు దాదాపు 100 సర్వే రాళ్లపై చిత్రాలు, అక్షరాలు చెరిపి వేయడం జరుగుతోందని అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఆయా అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ పలు సూచనలు జారీ చేశారు.

# పారిశుద్ధ్య కార్మికులు గ్రామాలకు పట్టుకొమ్మలు

బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : పారిశుద్ధ్య కార్మికులు గ్రామాలకు పట్టుకొమ్మలని ఏవోపిఆర్డి కుమార్ గంగయ్య తెలిపారు ప్రపంచ టాయిలెట్స్ దినోత్సవం సందర్భంగా సోమిరెడ్డి పల్లె 3వ సచివాలయంలో ఏర్పాటుచేసిన పారిశుద్ధ్య కార్మికుల సన్మాన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో పారిశుద్ధ్య కార్మికులు లేనిదే గ్రామ పరిశుభ్రత లేదని గ్రామాలు శుభ్రతతో మంచి ఆహ్లాదకరమైన ప్రదేశాలు ఉన్నాయంటే దానికి మూల కారకులు పారిశుద్ధ్య కార్మికులని వారిని సన్మానించుకోవడం మనందరి బాధ్యతని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు చిన్నప్ప, సిద్రామాయిలు,జయ రాములు, జయన్న, విలియం, గుర్రయ్య, రాజేశ్వరి, జ్ఞానమ్మ,యాకోబు, పంచాయతీ సిబ్బంది రవి,ఆర్డబ్ల్యూఎస్



ఏ సునీత హౌసింగ్,ఎఈ నాగజ్యోతి, సిహెచ్ఓ ప్రియాంక పంచాయతీ కార్యదర్శి జ్యోతి మరియు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

# కనకదుర్గ దేవి కరుణించమ్మా

## కనక దుర్గాదేవిని దర్శించుకొన్న సాయినాథ్ శర్మ

కమలాపురం మేజర్ న్యూస్ విజయవాడ కనకదుర్గ దేవి అమ్మవారిని కమలపురం నియోజక వర్గ ప్రజా నాయకుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ మంగళవారం ఉదయం దర్శించారు.అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి వేద పండితుల ఆశీర్వచనములు అందుకున్నారు. ఈ సందర్భంగా సాయినాథ్ శర్మ మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కమలాపురం నియోజకవర్గ రైతాంగం మంచి పాడిపంటలతో సస్యశ్యామలంగా ఉండాలని రాష్ట్రంలో సుపరిపాలన ప్రజలకు అందుబాటులో ఉండే పాలనరావాలని అమ్మవారిని ప్రార్థించినట్లు చెప్పారు. సాయినాథ్ శర్మ వెంట అభిమానులు ఆత్మీయులు అంతరాలయ ప్రవేశం చేసి కనకదుర్గా దేవిని దర్శించి పూజలు నిర్వహించారు.



# విద్యార్థులకు సులభమైన పద్ధతిలో బోధించాలి

## ఇన్చార్జి హెడ్ మాస్టర్ రౌఫ్ భాష





నందలూరు మేజర్ న్యూస్: ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు విద్యార్థి స్థాయి కి తగ్గట్లు బోధన చేసి సులభ పద్ధతుల్లో సబ్జెక్టు నేర్పించాలని నందలూరు హై స్కూల్ ఇన్చార్జి హెడ్మాస్టర్ షేక్ రౌఫ్ బాష కోరారు..నందలూరు మండలములో పనిచేస్తున్న హై స్కూల్ ఉపాధ్యాయులకు మంగళవారం నాడు స్థానిక హై స్కూల్ లో స్కూల్ కాంప్లెక్స్ సమావేశం ఏర్పాటు చేశారు..ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో హెడ్ మాస్టర్లు..ఉపాధ్యాయులపై తీవ్రమైన ఒత్తిడి అధికంగా ఉందని, అయినా కూడా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో వుంచుకొని ఉపాద్యాయులు కష్టపడి వృత్తి ధర్మాన్ని నెరవేరుస్తున్నారని తెలిపారు..శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలలో ఆచరించాలని, కృత్యాధర పద్ధతిలో విషయ పరిజ్ఞానాన్ని అందించాలని, బోధన ఉపకరణాలు, డిజిటల్ క్లాస్ వినియోగించాలని కోరారు.. కార్యక్రమంలో మండలంలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

# ఎర్రచందనం దుంగలు స్వాధీనం

## వ్యక్తి అరెస్ట్.. వాహనం సీజ్..



బద్వేల్, మేజర్‌న్యూస్: అక్రమ రవాణాకు సిద్ధంగా ఉన్న 7ఎర్రచందనం దుంగలను ఒక స్మగ్లర్లను తోపాటు ఒక టాటా 407 గూడ్స్ క్యారియర్ వాహనాన్ని సీజ్ చేసి అదుపులోకి తీసుకున్న ఫారెస్ట్ సిబ్బంది తెలిపారు. వివరాల్లో కి వెళ్ళితే జిల్లాఫారెస్ట్ అధికారి వినీత్ కుమార్ మరియు సబ్ డిఎఫ్ ఓ స్వామి వివేకా నంద వారి ఆదే శాల మేరకు ఎర్రచందనం అక్రమ రవాణా నివారణలో భాగంగా బద్వేల్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నయన్ బద్వేల్ వారి ఆధ్వ ర్యం లో నిన్నటి దినం సోమవారంఎర్రచందనం అక్రమ రవాణాకు సిద్ధంగా ఉన్న రాబడిన సమా చారం మేరకు సోమవారం రాత్రి ఎర్ర చందనం అక్రమ రవాణా చేసేందుకు విష యం తెలు సుకున్న బద్వేల్ రేంజ్ సిబ్బంది పొంగళవీడు క్రాస్ ప్రదేశంలో టాటా గూడ్స్ క్యారియర్ 407 యందు 7 ఎర్రచందనం దుంగలను అక్రమ రవాణా సిద్ధంగా ఉన్న వాహన్నాని .కర్ణాటక రాష్ట్రం, కటిగిన హల్లి గ్రామానికి చెందిన సయ్యద్ ముబారక్ ను ఫారెస్ట్ అదుపులోకి తీసుకొని అరెస్టు చేశారు .ఎర్ర చందనం దుంగలను కలిగి ఉన్నవాహనాన్ని ఫారెస్ట్ అధికారులు సీజ్ చేశారు. పట్టుబడిన 7ఎర్రచందనం దుంగల విలువ సుమారు లక్ష రూపాలయు విలువ చేస్తుం దని ఫారెస్ట్ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు. డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శేషయ్య, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సువర్ణ కుమార్, రాజేష్ రెడ్డి , అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ షాజహాన్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# మూడు గ్రామాలలో భూములను పరిశీలించిన ఆర్డీవో




ముద్దనూరు మేజర్ న్యూస్: ముద్ద నూరు మండలంలోని మంగపట్నం, చిన్న దుద్యాల, ఉప్పులూరు గ్రామాలలోని భూములను జమ్మల మడుగు ఆర్డీవో సాయి శ్రీ మంగళవారం పరిశీలించినట్లు ముద్ద నూరు ఇన్చార్జి తాసిల్దార్ వరద కిషోర్ తెలిపారు. ఈ మేరకు మంగపట్నం, ఉప్పులూరు గ్రామాలలో పెట్రోల్ బంకు నిమిత్తమై ల్యాండ్ కన్వర్ష న్ కొరకు ఆయా గ్రామాలలోని ఆయా సర్వే నెంబర్ల భూములను పరి శీలించినట్లు తెలిపారు. అలాగే ముద్దనూరు మండలంలోని చిన్న దుద్యాల గ్రామ పొలంలోని భూమిని పెట్రోల్ బంక్ నిర్మాణ నిమిత్తం ఎన్ఓసీ కై, దరఖాస్తు చేసుకున్న అర్జీ మేరకు జమ్మలమడుగు ఆర్డిఓఇక్కడికి విచ్చేసి పరిశీలించినట్లు ముద్దనూరు తాసిల్దార్ వరద కిషోర్ వివరించారు.

# మరుగుదొడ్ల పరిశుభ్రతతో వ్యాధులు దూరం





ఖాజీపేట, మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన ఖాజీపేట లోని జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఖాజీపేట నందు మంగళవారం రోజున సార్డ్స్, గ్రామాలయ ఆధ్వర్యంలో వరల్డ్ టాయిలెట్ డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి శ్రీమతి నాగ స్వర్ణలత మాట్లాడుతూ 2010 లో ఐక్యరాజ్య సమితి నీరు, పారిశుధ్యం పై మానవహక్కును ప్రథమ హక్కుగా ప్రకటించడంతో , ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం గా ప్రకటించింది అని, వాటిని మనం మన భాధ్యత గా వాటిని పరిశుభ్రంగా ఇంచుకోవాల్సిన భాధ్యత మన మీద ఉందని ఆమె తెలిపారు ప్రపంచ వ్యాప్తంగా 4.2 బిలియన్ ప్రజలు అపరిశుభ్రమైన వాతావరణంలో నివసిస్తున్నారని, 673 మిలియన్ల ప్రజలు ఇప్పటికీ బహిరంగ మలవిసర్జన ను అభ్యసిస్తున్నారు అని ఆమె తెలిపారు మండల విద్యాశాఖ అధికారి 2 సత్య నాగరాజు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కనీసం 892 మిలియన్ల మంది బహిరంగ మలవిసర్జనను కొనసాగిస్తున్నారని దీనితో తరుచుగా డయేరియా వ్యాధుల వ్యాప్తికి కారణమవుతుంది అని, పారిశుధ్య లోపం, కలుషిత నీటి వనరుల కారణంగా ప్రతిరోజూ 1000 మంది చిన్నారులు మరణిస్తున్నారు , కావునా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశు భ్రతకు ప్రాధాన్యమివ్వాలని తెలిపారు ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల నందు మరుగుదొడ్ల ను ప్రతిరోజూ శుభ్రం చేస్తూ, పాఠశాల అభివృద్ధికి పాటుపడుతున్న చెన్నమ్మ, వరలక్ష్మి దేవి లను మండల విద్యాశాఖ అధికారి శ్రీమతి నాగ స్వర్ణలత,సత్య నాగరాజు,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సుజాతమ్మ గార్ల చేతుల మీదుగా వారిని సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయు రాలు ఉమా దేవి, డి బి ఎస్ ఐ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ విష్ణు వర్ధన్, వాలంటీర్ ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# జగన్ ఒక అసమర్థ ఎమ్మెల్యే

**పులివెందులపై బాధ్యత లేనప్పుడు రాజీనామా చేయడం ఉత్తమము**

**బీటెక్ రవి- పట్టణ టీడీపీ మాజీ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి**






పులివెందుల, మేజర్‌న్యూస్ : జగన్మోహన్ రెడ్డి ఒక అసమర్థత ఎమ్మెల్యే అని పులివెందులపై బాధ్యత లేనప్పుడు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడం ఉత్తమమైన మార్గమని పులివెందుల టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి మరియు పట్టణ టిడిపి మాజీ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి పులివెందులలో నిర్మించిన మెడికల్ కాలేజీని సందర్శిస్తూ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులి వెందుల మెడికల్ కాలేజ్ ని వ్యాపార కోణంలో నిర్మాణం జరిగింది . ఎలక్షన్లకు ముందు హడావుడిగా ఏది ఏమైనా నిర్మాణం చేపట్టడం బాగానే ఉంది, మరి ఒక ఎమ్మెల్యేగా మెడికల్ కాలేజ్ లో అసం పూర్తిగా ఉన్న పనులను అసెంబ్లీ దృష్టికి తీసుకువెళ్ళకుండా ఒక ఎమ్మె ల్యేగా బాధ్యత లేకుండా ఇంట్లో కూర్చొని గేమ్స్ ఆడుకుంటూ ఉన్నాడు తప్ప ఈ ప్రాంత ప్రజల సమస్యలను అసెంబ్లీలో లెవనెత్తడానికి కూడా పోలేదు ప్రజలు అంటే గౌరవం లేనప్పుడు తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఇంట్లో కూర్చుంటే బాగుంటుంది. ఇలాంటి అసమర్థ ఎమ్మెల్యే పులివెందుల ప్రాంతానికి అవసరం లేదు అని తెలియజేస్తూ ఈ మెడికల్ కాలేజీని ముఖ్యమంత్రి చంద్రబాబునాయు డు దృష్టికి తీసుకువెళ్లి మా ప్రభుత్వ హయాంలో వైయస్సార్ మెడికల్ కాలేజీ పేరును మార్చి ఎన్టీఆర్ మెడికల్ కాలేజీ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ డిజిటల్ సేవలు సద్వినియోగం చేసుకోండి

**సీనియర్ మేనేజర్ శ్రీధర్**





వేముల, మేజర్‌న్యూస్ : ఆంధ్ర ప్రగతి గ్రామీణబ్యాంక్ పులివెందుల పులివెందుల మెయిన్ శాఖ సీనియర్ మేనేజర్ శ్రీధర్ కోరారు. వేముల మండలం ఎద్దులయ్యేని గ్రామం లో ఆర్థిక సాంకేతిక అక్షరాస్యత సదస్సు సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్యాంకు నందు అన్ని డిజిటల్ సేవలు సౌకర్యం కలదన్నారు రూపే కార్డ్ సదుపాయం కూడా ఉందని ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన అటల్ పెన్షన్ యోజన వంటి పథకాలు ఉన్నాయన్నారు ఏ బ్యాంకు ఖాతాదారుడైన మా బ్యాంకు వ్యాపార ప్రతినిధి వద్ద ఆధార్ కార్డుతో ఆర్థిక లావాదేవీలు జరుపుకునే అవకాశం కూడా ఉందన్నారు ఇలా ఎన్నో ఆకర్షణమైన పథకాలు ఉన్నాయని తెలిపారు ఖాతాదారుల శ్రేయస్సు తమ ప్రధాన ఉద్దేశం అన్నారు టర్మ్ డిపాజిట్లపై తమ బ్యాంకు అధిక వడ్డీ అందిస్తుందన్నారు. ఫీల్డ్ ఆఫీసర్ కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బ్యాంకు నందు అన్ని రకముల రుణ సౌకర్యం కలదు అన్నారుఅగ్రికల్చర్ లోన్స్ డైరీ లోన్స్ ఎడ్యుకేషన్ లోన్ కార్ లోన్ హౌసింగ్ లోన్ ఇస్తామన్నారు

# పందుల బెడదతో ఇబ్బందులు



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల శ్రీ రంగనాయకుల గుడి ప్రక్కన వెలసిన గంగమ్మ దేవాలయం వీధిలో పందుల బెడద ఎక్కువగా ఉన్నది అని అక్కడ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని వాపోడం జరిగింది. ఈ సందర్భంగా ఆ ప్రాంత వాసులు మాట్లాడుతూ కొద్దిరోజులుగా పందులు ఎక్కువగా ఈ ప్రాంతంలో సంచరించడంతో ఆరోగ్య సమస్యలు, పలు ఇబ్బందులకు గురి కావడం జరుగుతుందని, సంబంధిత అధికారులు వీటిపై చర్యలు చేపట్టి ఆ ప్రాంతంలో పందుల బెడద లేకుండా చూడాలని వాపోతున్నారు.

# నేత్రదానం కుటుంబ సంప్రదాయం కావాలి

**ప్రముఖ పారిశ్రామిక వేత్త నర్రెడ్డి శివప్రకాష్ రెడ్డి**



పులివెందుల, మేజర్‌న్యూస్: మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేసే బృహత్కార్యం ప్రతి కుటుంబం ఒక కుటుంబ సంప్రదాయం కావాలి అని పులివెందుల పట్టణం లోని ప్రముఖ పారిశ్రామిక వేత్త నర్రెడ్డి శివ ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మధ్య కాలంలో ఆయన తల్లి నర్రెడ్డి పుల్లమ్మ మరణించడం, ఆమె కళ్ళు దానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం ఆధ్వ ర్యంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త శివప్రకాష్ రెడ్డి కి ఆయన తల్లి నేత్రదాత పుల్లమ్మ జ్ఞాపికను స్నేహిత అమృత హస్తం సేవాసమితి వారు రాజు చేతులమీదుగా మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ బంధువులు లేదా సన్నిహితులు మరణించిన నేత్రదానం చేసేందుకు అంగీకారం తెలిపుతూ 9966509364 లేదా 7093204537 లకి సంప్రదించి అంధ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు పాటు పడవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీజీబీ ప్రధాన కార్యాలయాన్ని తరలించరాదు

**సిఐటియు జిల్లా అధ్యక్షుడు కామనూరు శ్రీనివాసు రెడ్డి**




కమలాపురం మేజర్ న్యూస్ : ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాల యాన్ని అమరా వతికి తరలించేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న ఏర్పాట్లను సత్వరమే ఉపసంహరించు కోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కామనురు శ్రీనివాసులు రెడ్డి కోరారు. మంగళవారం కమలాపురంలోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఎదుట నిరసన తెలియజేసి అనం తరం బ్యాంకు మేనేజర్ కు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అన్ని కార్యాలయాలు అమరావతిలో కేంద్రీకరించాలని భావిస్తున్న నేపథ్యంలో నూతనంగా ఏర్పడబోతున్న గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యా లయం కూడా అమరావతికి తరలిపోతుందన్న ఆం దోళన నెలకొందన్నారు. అత్యంత కరువు ప్రాంతాల్లో రాయలసీమ లాంటి ప్రాంతాలలో పనిచేస్తున్నప్పటికీ, ఎక్కవ లాభాలు, అత్య ధిక నిల్వలు, వ్యాపారంతో ప్రత్యేకంగా వెనుకబడిన వర్గా లకు రుణాలు ఇవ్వడంలో కీలకపాత్ర పోషించినటు వంటి గ్రామీణ బ్యాంక్ తరలించడం తగదన్నారు ఈ అంశం ప్రాంత అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. మిగతా ప్రాంతాలతో పోల్చితే వెనుకబడిన రాయలసీమలో ఎటువంటి ముఖ్యమైన కార్యాలయాలు, సంస్థల కార్యాలయాలు లేకపోవడం బాధాకరమన్నారు. బ్యాంకు ప్రధాన కార్యా లయం కడపలోనే కొనసాగేలా సిఐటియు తమవం తుగా అధికారులతో ప్రజా ప్రతినిధులతో రాయబారాలు నడిపి బ్యాంకు తరలించకుండా కడపలోనే ఉండే విధంగా కృషి చేస్తామన్నారు ఈ . కార్యక్రమంలో సిఐటియు నాయకులు సుబ్బరాయుడు,దాదా పిరు, మబు షరీఫ్ ముక్తియారు, షామీర్ ,వెంకట్ ,శీను రామాంజనే యులు, చౌడయ్య ,రాజేషు వెంకటేశు ,తదితరులు పాల్గొన్నారు.

## సత్య సాయి సాయిబాబా జయంతి సందర్భంగా అనాథలకు దుప్పట్లు పంపిణీ



పులివెందుల, మేజర్‌న్యూస్ : శ్రీభగవాన్ సత్యసాయిబాబా 99వ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని పాత మార్కెట్ సాయిబాబా ఆలయంలో మంగళవారం 99మంది అనాథలకు దుప్పట్లు పంపిణీ చేశారు. సత్యసాయి సేవా సమితి మహిళా మండలి ఆధ్వర్యంలో సత్యసాయి జయంతిని సందర్భంగా అనాథ వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. అలాగే సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అనాధలు తదితరులు పాల్గొన్నారు.

## అట్లూరులో వరల్డ్ టాయిలెట్స్ డే కార్యక్రమం

### గ్రీన్ అంబాసిడర్లకు ఘన సన్మానం



అట్లూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని అట్లూరు సచివాలయంలో మంగళవారం వరల్డ్ టాయిలెట్ డే సందర్భంగా గ్రీన్ అంబాసిడర్లకు అట్లూరు మండల ఎంపీడీవో భాస్కర్ బాబు, అట్లూరు సర్పంచ్ ఎల్లమ్మ ఆధ్వర్యంలో గ్రీన్ అంబాసిడర్లకు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో భాస్కర్ బాబు మాట్లాడుతూ గ్రామాలలో గ్రీన్ అంబాసిడర్ లు ప్రజల ఆరోగ్యం పట్ల వారి పరిరక్షణకు కీలక పాత్ర పోషిస్తున్నారని వారి సేవలు వెలకట్టలేనివి అని ఆయన పేర్కొన్నారు. అనంతరం గ్రీన్ అంబాసిడర్లకు బియ్యం ప్యాకెట్ , కొన్ని నిత్యవసర సరుకులు చెత్త సేకరణ కొరకు పనిముట్లను అందజేశారు ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్ డి శివప్రసాద్, పంచాయతీ కార్యదర్శి ఆనందరావు, సుబ్బరాయుడు సచివాలయం సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవం




కడప మేజర్ న్యూస్ : 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా జిల్లా కేంద్ర గ్రంథాలయం, కడప వారి ఆధ్వర్యంలో ఈరోజు మంగళవారం మహిళా డిగ్రీ కాలేజీ, నాగరాజుపేట, కడప నందు మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించబడినది. మహిళా సాధికారతపై కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు ప్రసంగించారు. ప్రిన్సిపాల్ డా.వేముల సలీం బాషా మాట్లాడుతూ, మహిళా సాధికారతకు నాణ్యమైన విద్య కీలకం. అక్షరాస్యత స్థాయి మరియు అవగాహన పెరగడంతో, సమాజం విద్యకు ప్రాధాన్యత ఇవ్వడం ప్రారంభించింది. నేడు చాలా మంది తల్లిదండ్రులు తమ కూతుళ్లను కొడుకుతో సమానంగా చదివించాలని కోరుకుంటున్నారు అని తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన స్టెప్ సీఈఓ సాయి గ్రేస్ మాట్లాడుతూ మేధ శక్తిలో పురుషులు కన్న మహిళల్లోనే ఎక్కువగా ఉంటుందని అన్ని రంగాల్లో కూడా పురుషులతో సమానంగా రానిస్తున్నారని ఆమె తెలియజేశారు. మరో అతిథి మహిళా పారిశ్రామికవేత్త అసంతమ్మ మాట్లాడుతూ కుటుంబంలో ఒక మహిళ చదువు కుంటే కుటుంబం అంతా అభివృద్ధిలోకి వస్తుందని ప్రతి ఒక్క మహిళా కూడా అన్ని రంగాల్లో సాధించాలని ఆమె తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి .అమీరుద్దీన్, డిప్యూటీ లైబ్రేరియన్ పవన్ కుమార్, లైబ్రేరియన్లు బాబ్జి, సుబ్ర హ్మణ్యం, జేమ్స్, నవాబ్ జాన్, సురేష్ గ్రంథాలయ సంస్థ సిబ్బంది రాజ్ కుమార్, శ్రీనివాసాచార్, మనోహర్, వెంకట రమణ, శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఫ్లవర్ అరేంజ్మెంట్, ఫ్లోరల్ జవెల్లరీ పై సర్టిఫికెట్ ప్రధానం

### ప్రిన్సిపాల్ డాక్టర్ వి. సలీం భాష

కడప, మేజర్‌న్యూస్ : ఎస్ కే ఆర్, ఎస్ కే ఆర్ ప్రభుత్వ మహిళ కళాశాల కడపలో ఫ్లవర్ అరేంజ్మెంట్, ఫ్లోరల్ జువెలరీ పైన సర్టిఫికెట్ ప్రధానం చేశారు. ఎస్ కే ఆర్ , ఎస్ కే ఆర్ ప్రభుత్వ మహిళ కళాశాల కడప లో బాటని మరియు హార్టికల్చర్ డిపార్ట్మెంటులు సంయుక్తంగా విద్యార్థినులకు ఫ్లవర్ అరేంజ్మెంట్ మరియు ఫ్లోరల్ జువెలరీ పైన సర్టిఫికెట్ కోర్సును సెప్టెంబర్10 వ తారీఖున ప్రారంభించిన విషయం తెలిసినదే . ఈ కార్యక్రమానికి డాక్టర్ వి సలీం భాషా గారు అధ్యక్షత వహించారు. సలీం భాష గారు మాట్లాడుతూ మన కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ బాటనీ ఆధ్వర్యంలో ఇంత చక్కటి సర్టిఫికెట్ కోర్సు మీకోసం నిర్వహించటం అభినందదాయకమని మరియు మీరు చాలా చక్కగా శిక్షణ పొంది మీ నైపుణ్యాన్ని నవంబర్ ఒకటో తారీఖున నిర్వహించిన పోటీలో మీరందరూ చాలా చక్కగా మీ నైపుణ్యాన్ని ప్రదర్శించారని కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ మహిళా పారిశ్రామికవేత్త అయిన అసంతమ్మ విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ మీకు ఈ కళాశాలలో ఇటువంటి కోర్సును నెలకొల్పి మీ చేత ఇటువంటి వాటిని తయారు చేయించి నైపుణ్యతను పెంపొందించి మీ భవిష్యత్తులో మీ ద్వారా ఉత్పత్తి చేసి స్వయం సమృద్ధిని పెంపొందించే చక్కటి నైపుణ్యాన్ని పొందడానికి బోటనీ డిపార్ట్మెంట్ విశేషమైన కృషి చేసిందనితెలియజేశారు. ఈ నైపుణ్యాన్ని చక్కగా ప్రదర్శిస్తూ భవిష్యత్తులో మీ కాళ్ళపై మీరు నిలుస్తూ మరికొంతమందికి ఉపాధిని కల్పించాలని తెలియజేశారు. కోర్స్ కోఆర్డినేటర్ డాక్టర్ పి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మీకు ఈ ఈ



కోర్సులో విద్యార్థినులకు వివిధ రకాల బొకేలను తయారు చేయటం పుష్పాలను ఉపయోగించి వేడుకలలో ధరించే పుష్ప ఆభరణాలను తయారు చేయటం జడ అట్టలు తయారు చేయటం క్రౌన్స్ తయారు చేయటం మరియు ఎండిపోయిన పుష్పాల నుండి ధూపం తయారు చేయడం గులాబీ పుష్ప రేకుల నుండి గుల్కాన్డ్ తయారు చేయడం మొదలకు వాటిపైన శిక్షణ ఇచ్చి వారి చేత తయారు చేయించడం జరిగింది తర్వాత వారికి ఈరోజు సర్టిఫికెట్ ప్రధానం చేయడం జరిగింది అని తెలియజేశారు ఈ కార్యక్రమములో హార్టికల్చర్ లెక్చరర్ శాలెం, బాటనీ లెక్చరర్ అనురాధ పాల్గొన్నారు

# అట్లూరులో ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

అట్లూరు, మేజర్ న్యూస్: అట్లూరు మండలంలోని గ్రంథాలయంలో వారం రోజులు గా నిర్వహిస్తున్న జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు మంగళవారంతో ముగిశాయి ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి సుధాకర్ మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్నటువంటి సృజనాత్మకతను వారిలో ఉన్నటువంటి టాలెంట్ ను ప్రోత్సహించడానికి విద్యార్థుల చేత రోజుకో కార్యక్రమం చొప్పున నిర్వహించామని శ్రీ విద్యా స్కూల్ విద్యార్థులు 40 మంది హాజరయ్యారు వారికి దేశభక్తి గీతాలు, వ్యాసరచన పోటీలు చిత్రలేఖనం, నీతి కథలు, చదివించారు విజేతల జీవితాల గురించి గ్రంథాలయంలో విద్యార్థులు పుస్తక పఠనం చేశారు పిల్లలు సమయాన్ని వృధా చేసుకోకుండా గ్రంథాలయానికి వచ్చి సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులు టీవీ, సెల్ లు వదిలి గ్రంథాలయానికి వచ్చి సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు విద్యార్థులను తల్లిదండ్రులు ప్రోత్సహించాలని తెలిపారు విద్యార్థులకు గేమ్స్ పోటీలను నిర్వహించి పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు అనంతరం ఎంపీడీవో భాస్కర్ బాబుకు గ్రంథాలయ అధికారి సుధాకర్ శాలువాకప్పి సన్మానించారు కార్యక్రమంలో




అట్లూరు మండల ఎంపీడీవో భాస్కర్ బాబు, ఈవోపీఆర్డి శివ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి ఆనంద రావు, జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు వెంకటేష్ ,చంద్రకళ, కుమారి, తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సిపిఐ రాజీలేని పోరాటాలు

గోపవరం మేజర్‌న్యూస్ : దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ సమ సమాజం స్థాపన కోసం రాజీలేని పోరాటాలు భారత కమ్యూనిస్టు పార్టీ నిర్వహిస్తుందని, ప్రతి ఒక్కరికి కూడు గుడ్డ నీడ కోసం పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఐ లో సభ్యత్వాలు తీసుకొని పోరాటాలకు మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పేర్కొన్నాడు. మంగళవారం నాడు స్థానిక రూల్ మండల కార్యాలయంలో మండల కార్యదర్శి నాగదాసరి ఇమ్మానియేల్ అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించడం జరిగింది. ఈ సందర్భంగా గాలి చంద్ర మాట్లాడుతూ దేశంలో సోషలిజం నిర్మించడం కోసమే రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్న కమ్యూనిస్టు పార్టీని ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నాడు. 1925 నుండి ఇప్పటివరకు ప్రజా పోరాటాలలో ప్రజల హక్కుల కొరకు ఆర్థిక అసమానతలు రూపుమామిటకు ఎంతో కృషి చేసిన ఘనమైన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి ఉందని ఆయన ఉద్ఘాడించాడు.రాబోయే కాలంలో కూడా ప్రజా సమస్యల కోసం అనునిత్యం పోరాటాలు నిర్వహించుటకు అందరూ సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చాడు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు వడ్డమాను వీరశేఖర్ జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ, ఏఐవైఎఫ్ ఏరియా నాయకులు బండి అనిల్, రూరల్ మండలం అసిస్టెంట్ సెక్రటరీ ఆనందరావు,కమిటీ సభ్యులు విజయ కుమారి సుధాకర్ సుబ్బారెడ్డిఓబయ్య రమేషతదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత వలన ప్రజల ఆరోగ్యం



వల్లూరు, మేజర్‌న్యూస్ : ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలని పరిసరాల పరిశుభ్రత ప్రజల ఆరోగ్యానికి మంచిదని రాష్ట్ర ప్రభుత్వం అంటుంది, అపరిశుభ్రత ఎక్కడ ఉండకూడదని లక్ష్యంతో పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం, కాని వల్లూరు మండల పరిధిలోని వల్లూరు గ్రామ పంచాయతీలో రోడ్ల పైన మురికి నీరు వచ్చి అపరిశుభ్రత వలన ప్రజలకు రోగాలు కలిగే అవకాశం ఉంది, వల్లూరు మేజర్ పంచాయతీ మెయిన్ బజార్లో కూడా రోడ్ల పైకి ఇళ్లలో నీళ్లు రావడం వలన రోగాలు వచ్చే అవకాశం ఉందని ప్రజలు చెప్పుకొచ్చారు, ఇలాంటి వాటిపై అధికారులు పట్టించుకోని తగిన చర్యలు తీసుకొని పరిసరాల పరిశుభ్రతకు తోడ్పడాలని ప్రజలు కోరారు..

## మామిడి చెట్లకు కల్తర్ వాడొద్దు

చింతకొమ్మదిన్నె : మేజర్ న్యూస్, మామిడిలో అధిక పూత అధిక దిగుబడి పొందడానికి రైతులు కల్తర్ వాడడం వల్ల చెట్టు ఆయురార్థం తగ్గిపోతుందని పేర్కొన్నారు ఊటుకూరు కేవీకే ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ మానస,మంగళవారం నాడు చక్రయపేట మండలం, సురభి పరిధిలోని బయమ్మగారిపల్లి గ్రామంలో జరిగిన 'పొలం పిలుస్తోంది ' కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మానస మాట్లాడుతూ, మామిడిలో అధిక శాఖీయ ఉత్పత్తిని నియంత్రించడానికి సైకొసెల్ 1-2 మీ.లి/లి. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని, మంచి పూత మరియు ఆడ పూల సంఖ్యను పెంచడానికి 13:0:45 10గ్రా/లి మరియు బోరాన్ 2గ్రా/లి. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. మామిడిలో ఎక్కువ నష్టం కలుగజేసే తేనె మంచు పురుగు యొక్క యాజమాన్యం, పిచికారీ షెడ్యూల్ తెలియజేసారు. వీటితో పాటుగా పోషక యాజమాన్యం, సూక్ష్మ పోషక మిశ్రమాల పిచికారీ వంటి అంశాలను క్షుణ్ణంగా వివరించారు.అనంతరం జిల్లా ఉద్యాన అధికారి సుభాషిణి మాట్లాడుతూ ప్రతి రైతు డ్రిప్,స్ప్రింక్లర్స్ సబ్సిడీని ఉపయోగించుకొవాలని సూచించారు, ఈ కార్రమంలో సురభి వి.హెచ్.ఏ ఇతర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# నేడు ఉటుకూరులో రామాలయం విగ్రహ ప్రతిష్ట

చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్, మండల పరిధిలోని స్థానిక ఊటుకూరు ఎస్సీ కాలనీ నందు బుధవారం నాడు నూతన రామాలయం నందు వేద పండితులతో శ్రీ సీత కోదండరామ,లక్షణ హనుమాన్ సమేత విగ్రహ ప్రతిష్ట నిర్వహిస్తున్నామని టిడిపి మాజీ ఎస్సీ సెల్ కన్వీనర్ గుర్రాల రెడ్డయ్య తెలిపారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన రామాలయా ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి కమలాపురం శాసనసభ్యులు పుత్త కృష్ణ చైతన్య రెడ్డి పాల్గొంటున్నారని ఆయన తెలియజేశారు,మరుసటి రోజు గురువారం నాడు ఓల్డ్ కేటగిరి వృషభరాజ్యములచే బండలాగుడు పోటీలో నిర్వహిస్తున్నామని,శుక్రవారం నాడు ఉదయం 11 గంటలకు శ్రీ సీతారాముల కళ్యాణం తో పాటు ప్రతిరోజు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఉంటుందని కావున ప్రజలు విరివిగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా ఆయన కోరారు.

# ప్రజల దాహార్తి తీసిన ఎంఎల్ఏ పుట్టా సుధాకర్ యాదవ్



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : బ్రహ్మంగారిమఠంలోని జింకల నగర్ లో 13 లక్షల ప్రభుత్వ వ్యయంతో నిర్మించిన వాటర్ ట్యాంక్ నిరుపయోగంగా ఉందని విషయాన్ని స్థానిక టిడిపి నాయకులు యస్ ఆర్ శ్రీనివాసులరెడ్డి, సిపిఎం మండల కార్యవర్గ సభ్యులు గండి సునీల్ గ్రామ ప్రజలు మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్లగా వారు వెంటనే సంబంధిత అధికారులకు జింకల నగర్ ప్రజల నీటి సమస్యను చర్చించి సమస్యకు పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు వారి ఆదేశాల మేరకు మండల డెవలప్మెంట్ అధికారి వెంగముని రెడ్డి, పంచాయతీ కార్యదర్శి చాట్ల ప్రభాకర్ మంగళవారం నాడు వాటర్ ట్యాంక్ కి నీటి సరఫరా కొరకు బోరును వేయించి సమీప గ్రామ ప్రజల దాహార్తిని తీర్చారు, ఏళ్ల తరబడి తాగునీటి కోసం అనేక అవస్థలు పడుతున్న మా సమస్యను గౌరవ ఎమ్మెల్యే తీర్చినందుకు స్థానిక గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు ఎస్ఆర్ శ్రీనివాసరెడ్డి,కార్యకర్తలు నారాయణ,బోలా శ్రీను,చలపతి సిపిఎం మండల కమిటీ సభ్యులు గండి సునీల్ కుమార్ జింకల నగర్ ప్రజలు పాల్గొన్నారు

# యువత ఆధ్యాత్మిక మార్గంలో నడవాలి బ్రదర్ పి రవితేజ



కడప కల్చరల్,మేజర్‌న్యూస్: నగరం కృపా కాలనీకి చెందిన బ్రదర్ పి.రవితేజ మంగ ళవారం ప్రకాష్ నగర్ లోని రక్షణ మినిస్ట్రీస్ వారు పాస్టర్ అబ్రహం ప్రిన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్రిస్మస్ వేడుకలు పురస్కరించుకొని పి.రవితేజ హాజరై మాట్లాడుతూ యువతి యువకులు ప్రతి ఒక్కరూ పాఠ్య పుస్తకాలతో పాటు దైవ భక్తి లో ఎదగాలని, చెడుకు దూరంగా వుండి తల్లిదండ్రులను, పెద్దలను గౌరవిస్తూ విద్యావంతులై, నీతి మార్గంలో నడుస్తూ ఆధ్యాత్మికంగా ఏదగలన్నారు. ముఖ్యంగా పాపు లను సన్మార్గంలో నడిపించేందుకే యేసు క్రీస్తు ఈ లోకంలో జన్మించా డని, ఆయన లోక రక్షకుడని, క్రీస్తు త్యాగాన్ని ప్రతి ఒక్కరూ తెలుసు కొని సత్యం వైపు అడుగులు వేసి, తమకు తోచిన దాట్లో పొరుగు వారికి సహాయం చేస్తూ, దేవున్ని మహిమ పరచాలని దైవ వర్తమా నాన్ని అందించారు. రాజుల కొరకు , అధికారుల కొరకు, ప్రజల క్షేమం కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం స్థానిక సంఘ సేవకు రాలు మణెమ్మ, కుమారుడు పాస్టర్ అబ్రహం ప్రిన్స్ లు మాట్లాడుతూ పి.రవితేజ చిన్న వయస్సులో దేవుని దయ యందును, మనుషుల దయ యందును ఎదుగుతూ చక్కని దైవ వర్తమానం అందిం చారని శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు జాన్సన్, అబ్రహం, సంఘ విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు హామీలు మోసపూరితం

## నగర కార్యదర్శి యన్.వెంకట శివ

కడప ఏడురోడ్లు మేజర్ న్యూస్: చంద్రబాబు ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు అర్హులైన పేదలం దరికీ నగరంలో 2 సెంట్ల ఇంటి స్థలం, ఇంటి నిర్మాణంకు రూ.5 లక్షల రూపాయలు వెంటనే మంజూరు చేయాలని సిపిఐ నగర కార్యదర్శి యన్ వెంకట శివ డిమాండ్ చేశారు.అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు చంద్రబాబు ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు ఇళ్ల స్థలాల అర్హుల జాబితా,పంపిణీ పై కసరత్తు చేయాలన్నారు. గత వైసిపి ప్రభుత్వం హయాంలో పేదలకు సెంటు చొప్పున ఇళ్లస్థలాల పట్టాలు ఇస్తే ఆయా ఇళ్లస్థలాలు నగరానికి సుదూరంగా నివాసయోగ్యంకాని ప్రాంతాలలో కేటాయించడం జరిగిందన్నారు. మృత్యుంజయ కుంట వాసులకు చలమారెడ్డి పల్లె ఎస్ టి పి ప్లాంట్ గుట్టల నివాసానికి యోగ్యం కానీ స్థలంలో ఎవరు ఇళు లు నిర్మించుకోలేదన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్య వర్గ సభ్యులు మనోహర్ రెడ్డి, సుబ్బరాయుడు, చైతన్య, వెంకట మ్మ, వరలక్ష్మి, తులసమ్మ, ప్రమీల, సునీత,బీబీ, లక్ష్మీదేవి, వెంకటరమణ, రాఖి, పెంచలమ్మ మల్లీశ్వరి,




పెంచలమ్మ, నరసింహాచారి తదితరులు పాల్గొన్నారు.

# సీమ చిన్నోడు పులికంటి కృష్ణారెడ్డి

## ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి

కడప కల్చరల్, మేజర్‌న్యూస్: "రాయలసీమ చిన్నోన్ని రాళ్ల మద్దె బతికే వాన్ని" అంటూ చిత్తూరు నుండి శ్రీకాకుళం వరకు వేల సభా వేదికల్లో గొంతెత్తి పాడి అందరి మన్ననలు అందుకున్న ప్రజ్ఞాశాలి పులికంటి కృష్ణారెడ్డి అని వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. కడప స్థానిక రాజీవ్ కల్చరల్ క్లబ్ లో వైయస్సార్ జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో పులి కంటి కృష్ణారెడ్డి 17వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ నటుడిగా, రచయితగా,కవిగా, నాటక కర్తగా,బుర్రకథ గాయకుడిగా పులి కంటి బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శించారని ఆయన రచనలపై పరిశోధనలు చేసి నలుగురు పీహెచ్డీ డిగ్రీ, ముగ్గురు ఎంఫిల్ డిగ్రీ పొందారని తెలిపారు. 2005 లో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆయనను గౌరవ డాక్టరేట్ తో సత్కరించిందని అన్నారు. మధురకవి డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి ప్రసంగిస్తూ పులి కంటి క్రిష్ణా రెడ్డి 200 పైగా కథలు, ఐదు దృశ్య నాటికలు,ఆరు శ్రవ్య నాటికలు,10 బుర్రకథలు, 60 లలిత గేయాలు రచించారన్నారు. జీవకళ సత్యనారాయణ మాట్లాడుతూ కృష్ణారెడ్డి రాయలసీమ వెతల నేపథ్యం తో సీమ యాసతో జీవం ఉట్టిపడే పదాలతో అద్భు తమైన కథలు రాశారన్నారు.



కవి రామాంజనేయులు మాట్లాడుతూ ఆయన రాసిన గూడు కోసం గువ్వలు, పులికంటి కథలు,పులి కంటి దళిత కథలు, పులి కంటి కథా వాహిని పేర్లతో పలు సంపుటాలుగా వెలుగులోకి వచ్చాయన్నారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత హిందీ అధ్యాపకులు, పరిశోధకులు కల్లూరు బాల ఎల్లారెడ్డి, రచయిత జ్యోతి జార్జ్ కళాకారులు మందల మురళి, బ్యాంకు గంగయ్య,బాల ఓబయ్య, పట్నం సుబ్బరాయు డు,శివరాంతదితరులు పాల్గొన్నారు.

# 8 వతేదీ జరుగు సదస్సును జయప్రదం చేయండి

## ఉక్కు సాధన సదస్సు కరపత్రం విడుదల

కడప సిటి మేజర్ న్యూస్: జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయా లని, కడప బెంగళూరు రైల్వే పనులు పూర్తి చేయాలని, పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల సాధనకై డిశంబర్ 8 వ తేది కడప నగరంలో ఇంజనీర్ భవన్ లో జరుగు సదస్సు ను జయప్రదం చేయాలనీ ఆర్ ఆర్ ఆర్ కేఫ్ లో కరపత్రం విడుదల చేయడం జరిగింది. అనంతరం అఖిలపక్షం కమిటీ నాయకులు నారాయణ రెడ్డి, సి ఆర్ వి ప్రసాద్, సత్తార్ మాట్లాడుతూ విభజన చట్ట ప్రకారం కడప జిల్లాలో ఏర్పాటు చేయాల్సిన ఉక్కు పరిశ్రమ కై ఏ ఒక్క పార్టీ కూడా చిత్తశుద్ధితో కృషి చేయడం లేదని విమర్శించారు, ఉక్కు పరిశ్రమ ఏర్పాటు జరిగితే ప్రత్యక్షంగా పరోక్షంగా లక్ష మందికి ఉపాధి అవకాశాలు దొరుకుతా యని పేర్కొన్నారు. ఇప్పటికే ఉక్కు పరిశ్రమ మూడు ప్రదేశాలలో భూమి పూజ జరిగింది కానీ నిర్మాణ పనులు మాత్రం జరగకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు హామీల కే పరిమితం అవుతు న్నారు తప్ప రాయలసీమ అభివృద్ధి కోసం ఏమాత్రం చిత్తశుద్ధితో పనిచేయలేదని ధ్వజమెత్తారు అంతేకాకుండా ఎన్నో ఏళ్లుగా కడప బెంగళూరు రైల్వే పనులు జరగడం లేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తిసుకొని త్వరగతిన రైల్వే పనులు పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేసి రాయలసీమ ప్రాంతాల ప్రజలకు, రైతులకు తాగు, సాగునీరు



అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని వారు కోరారు. వెనుకబడిన రాయల సీమతో పాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాలు అభివృద్ధి జరిగే అవకాశం ఉందన్నారు. కావున కడప ఉక్కు, రైల్వే లైన్, పెండింగ్ ప్రాజెక్టు సాధనకై కోసం జరుగు సదస్సులో ప్రజలు, యువత, మేధావులు పాల్గొని జయప్రదం చేయాలనీ కోరారు.ఈ సమావేశంలో అఖిల పక్షం కమిటీ నాయకులు గుర్రప్ప సుబ్బరాయుడు, జయవర్ధ న్,శంకర్, రవిశంకర్రెడ్డి, సగిలి రాజేంద్ర ప్రసాద్,అంజనేయులు దస్తగిరి,దాదాపీర్ తదితరులు పాల్గొన్నారు.

# 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

మైదుకూరు, మేజర్‌న్యూస్ : 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మైదుకూరు శాఖ గ్రంథాలయం నందు మంగళవారం మహిళా దినోత్సవ సందర్భంగా ఇందిరాగాంధీ పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది అని గ్రంథాల అధికారి శ్రీనివాస్ రావు తెలియజేశారు.

